The Largest Women Writers Forum in India

# AKSHARAYAN

TELUGU WOMEN WRITERS FOUNDATION (TWWF) Reg. 402/22



# AKSHARAYAN

## Telugu Women Writers Foundation

Aksharayan Telugu Women Writers Foundation (TWWF) is the only organization which has more than 1500 female literary figures anywhere in the world. It has a special attraction that the children, girls, youth and art translation departments are working under it.

**Book Publications:**

We have published books on topics. For the first time in the country, we published a book 'Salaam Sainika' on the recipients of Paramviraksha award. Nela, who won Hitaypi Ningini with the she teams standing as a supporter for women through the police system, her Police Aite books saw the light of day. Together with Aksharayan Sanstha, Bijaswaralu and Vithanam have unveiled the stories told by the Telangana State Seed Development Corporation in the early days of AIDS. It brought awareness.

**Venues Events:**

In the name of creation of opportunities and self-confidence, the authors not only organize platforms together but also regularly informs where and what kind of competitions are being held. Aksharayan has made everyone believe that no matter where they get awards, they will not be without them.

We write, we give our share of help to the community service with practical values, not settling for you to read. Aksharyan stood up for his fellows and gave financial heart support to many people with a united spirit. We paid the fees and provided the necessary financial support to the weightlifting athlete to participate in competitions in Haryana.

In colleges (in schools) we will give messages on good touch - bad touch and explain the problems. We will encourage them to participate in counselling classes with Eda Spanda Foundation so that suicides are India.

We send all our members to participate in various programs with various linguists to contribute to the promotion of Telugu language for the mother tongue. We become partners in family counselling as if we separate as husband and wife but not as uncles.

We will untidily repel the attack and fraud on authors through social media. If necessary, we will go and seek help from the police.

## Special Seal of Aksharaya :

Aksharayan is the only organization that runs only with the participation of writers without taking money from anyone.

International Mother Language Day i.e. February 21 is celebrated every year with great grandeur. Presenting Pampa kavi Award to a linguist who has achieved great fame in the Telugu language.

Gifting a gold bangle is a sign of character. It should be mentioned that this gold bracelet is given every year by the full governor of Maharashtra Chennamaneni Vidyasagar garu with love and trust in Aksharyan. Every year around 30 books written by writers of different levels are unveiled in these celebrations.

Matru Vandana Puraskar should be mentioned here to recognize and honour the literati who are above 70 years of age in the respective districts.

The greatness of Matru Vandana Puraskar is to go to them as a group and honour them in their district among their Bandu Balagam and give speeches on their works and spend a day with all of them. We can say that no one in the world has done something like this. Apart from that, 5116 cash awards are given every year in the name of

Kuppambika, Acchamamba, Tarigonda Vengamamba, Yuva, Bala and Balika awards.

Raj Bhavan and Rashtrapati Nilayam will go to their invitation and celebrate Bathukamma celebrations grandly.

In Rabindra Bharati, it was possible for Akshara to organize poetry gatherings at least twice a year.

Books by women writers are displayed in the book exhibition held every year. We will try to provide them with the respect they need and financial support as well.

We are also setting up a one woman YouTube channel called Manaswaram. We are also maintaining a website of our own, YouTube, and we are providing the details of the female literary writers of a district in detail, including the works written by them, through the magazine Aksharanjali. We will write 55 essays with PhD level on Bathukamma with 50 Aksharanjali writers and bring the book 'Okkokka Puvvesi Chandamama' as a gift to nature.

We have uploaded more than 700 video audio poems on YouTube with the name Return Gift to Corona. We have been able to complete the collection of poems Return Gift to Corona with the courtesy of the Department of Language and Culture. This book has about 1600 pages.

We write special articles stories poems with our writers who know where a special issue will be published.

Aksharayan is the only organization in the world where Bala Balika Yuva (Translation Art Departments) is working as an affiliate.

Noticing the lack of announcers in the society, we have also started a special section to give support to the young writers with Aksharayan line and provide them to the society.

We are teaching Bratakamma Bonalu Dandiya dances to everyone through our arts department. Vihara, Sahitya Yatras, Kavi Yatras are organized by Aksharayan.

## Aksharayan | Telugu Women Writers Foundation

వెబ్ సైట్: https://aksharayan.org/

ఈ-మెయిల్: aksharayanorg@gmail.com

అక్షరయాన్ - తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ (TWWF) ప్రపంచంలోనే ఎక్కడా లేనంత మంది అంటే 1500 మందికి పైగా మహిళా సాహిత్య మూర్తుల్ని కలిగిన ఏకైక సంస్థ. దీనికి అనుబంధంగా బాలుర, బాలిక, యువ, కళ, అనువాద విభాగాలు పనిచేస్తుండటం ప్రత్యేక ఆకర్షణ. రేపటి తరానికి టార్చ్ బేరర్స్ అయిన రచయిత్రులను తయారు చేయడమే లక్ష్యంగా నిబద్ధతతో పనిచేస్తుంది 'అక్షరయాన్'.

### పుస్తక ప్రచురణలు :

అంశాల వారీగా మేము పుస్తకాలు ప్రచురించాం. పరమవీరచక్ర పురస్కార గ్రహీతల మీద దేశంలోనే తొలిసారిగా కవితాంజలి ఘటిస్తూ 'సలాం సైనికా' పుస్తకం వేసాం. పసి పిల్లలమీద అత్యాచారాలను చూసి ఆవేదన చెంది 'పసి మొలకలు - రుదిరజ్వాలలు' కవిత సంపుటి వెలువరించాం. పోలీస్ యంత్రాంగం ద్వారా మహిళలకు బాసటగా నిలుస్తున్న SHE టీమ్స్ తో కలిసి ప్రచురించిన 'హితైషి', 'నింగిని గెలిచిన నేల', 'ఆమె పోలీస్ ఐతే' పుస్తకాలు వెలుగును చూసాయి. అక్షరయాన్ సంస్థతో కలిసి 'బీజస్వరాలు', 'విత్తనం చెప్పిన కథలు' ఆవిష్కరించింది తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ. ఎయిడ్స్ వచ్చిన తొలి రోజుల్లోనే అసంఘటితంగా ఉన్న రచయిత్రులతో 'చిగురంత ఆశ', 'ఆశాదీపం' పేరుతో కవిత / కథా సంపుటాలు తీసుకొచ్చి అవగాహన కలిగించారు.

### వేదికలు / వేడుకలు :

అవకాశాల కల్పన, ఆత్మవిశ్వాసాల కూడిక పేరుతో రచయిత్రులు అందరినీ కలిపి వేదికలు ఏర్పాటు చేయడమే కాకుండా ఎక్కడెక్కడ ఎలాంటి పోటీలు పెడుతున్నారో ఎప్పటికప్పుడు తెలియపరుస్తుంది. ఎక్కడ ఏ అవార్డులు వచ్చిన అందులో అక్షరయాన్ వారు లేకుండా ఉండరనే నమ్మకాన్ని అందరిలో కలిగించింది.

మేము రాస్తాం మీరు చదవండి అని సరిపెట్టుకోకుండా ఆచరణాత్మక విలువలతో సమాజ సేవకు మా వంతు సాయాన్ని అందిస్తుంది అక్షరయాన్. ఆపన్నులకు బాసటగా నిలుస్తూ, సంఘటిత స్ఫూర్తితో ఎంతోమందికి ఆర్థిక/ హార్దిక సహకారాన్ని అందిస్తుంది. చిన్నప్పుడే కాలును కోల్పోయిన నర్తకి భాగ్యకి దాదాపుగా రూ. 1,50,000 నగదు సహకారాన్ని అందించగలిగాం. ప్రతిభ కలిగిన వాళ్లకి పేదరికం అడ్డం కాకూడదంటూ ఎంతోమందికి పుస్తకాలు, ఫీజులు కట్టాం. వెయిట్ లిఫ్టింగ్ చేస్తున్న క్రీడాకారిణికి హర్యానాలో పోటీల్లో పాల్గొనటానికి కావలసిన ఆర్థిక సహకారం అందించాం.

కళాశాలలో / పాఠశాలల్లో Good Touch-Bad Touch మీద సందేశాలు ఇస్తూ సమస్యలు వివరిస్తాం.

ఆత్మహత్యల్లేని భారతావని కోసం 'ఈదా స్పందన ఫౌండేషన్' తో కలిసి కౌన్సిలింగ్ క్లాసుల్లో పాల్గొనేలా యువతను ప్రోత్సహిస్తాం.

వివిధ భాషావేత్తలతో కలిసి అనేక కార్యక్రమాల్లో పాల్గొనటానికి మా సభ్యులందరినీ పంపిస్తాం. మాతృభాష కోసం తెలుగు భాషా ప్రచారానికి దోహద పడతాం. భార్యాభర్తలుగా విడిపోయినా గానీ అమ్మానాన్నలుగా కొనసాగమని చెప్తూ ఫ్యామిలీ కౌన్సిలింగ్ లో భాగస్వాములమవుతుంటాం.

సోషల్ మీడియా ద్వారా రచయిత్రుల మీద జరిగే దాడిని మోసాన్ని సమైక్యంగా తిప్పికొడుతుంటాం. అవసరమైతే సంఘటితంగా వెళ్లి పోలీస్ యంత్రాంగాన్ని సాయం కోరతాం.

## అక్షరయాన్ ప్రత్యేక ముద్ర :

ఎవరి దగ్గరా డబ్బులు తీసుకోకుండా కేవలం రచయిత్రుల భాగస్వామ్యం తోనే నడుస్తున్న ఏకైక సంస్థ అక్షరయాన్ .

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని అంటే ఫిబ్రవరి 21 ని ఎంతో గొప్పగా ప్రతి ఏడాది నిర్వహించుకుంటుంది మా సంస్థ. తెలుగు భాషలో గొప్ప కీర్తి గడించిన భాషావేత్తకు 'పంపకవి' పురస్కారాన్ని అందిస్తూ స్వర్ణ కంకణాన్ని బహూకరించటం అక్షరయాన్ కే చెల్లింది. ఈ స్వర్ణ కంకణాన్ని ప్రతి ఏడాది మహారాష్ట్ర పూర్వ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ గారు అక్షరయాన్ మీద అభిమానంతో, నమ్మకంతో అందించడం విశేషంగా చెప్పుకోవాలి. ప్రతి ఏడాది వివిధ స్థాయిలు కలిగిన రచయితలు వ్రాసిన దాదాపు 30 పుస్తకాలని ఈ వేడుకల్లో ఆవిష్కరించటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

'మాతృ వందనం' పురస్కారం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఆయా జిల్లాల్లో 70 ఏళ్లకు పైబడి ఉన్న సాహితీ వేత్తలను గమనించి గుర్తించి గౌరవించుకోవటానికి హైదారాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేస్తోంది అక్షరయాన్. ఒక బృందంగా..వయోధికులైన రచయిత్రుల ఇళ్ళకు వెళ్ళి, వారి జిల్లాలోనే వారి బంధుమిత్రుల బలగం మధ్య, వారిని సత్కరించి, వారి రచనల మీద ప్రసంగాలు చేసి, వారందరితో కలిసి ఒక రోజు గడిపి రావటం మాతృ వందన పురస్కారం యొక్క గొప్పతనం. ఇలాంటిది ప్రపంచంలోనే ఎవ్వరూ చెయ్యలేదని ఘంటాపథంగా చెప్పగలం. అంతే కాకుండా 'కుప్పాంబిక', 'భండారు అచ్చమాంబ', 'తరిగొండ వెంగమాంబ', యువ, బాలుర, బాలికా పురస్కారాల పేరుతో ప్రతి ఏటా 5116 నగదు పురస్కారాలు అందిస్తూ ఉండటం కూడా అక్షరయాన్ మాత్రమే చేయగలిగింది.

రాజ్ భవన్, రాష్ట్రపతి నిలయం వారి ఆహ్వానం మేరకు అక్కడకు వెళ్ళి బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుతుంది మా అక్షరయాన్.

రవీంద్ర భారతిలో ప్రతి ఏడాది కి రెండు సార్లైనా కవిసమ్మేళనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా నిర్వహిస్తోంది అక్షరయాన్.

ప్రతి ఏడాది జరిగే బుక్ ఎగ్జిబిషన్లో మహిళా సాహితీ వేత్తల పుస్తకాలు ప్రదర్శింపచేస్తాం. వారికి కావలసిన ఆదరణ, గౌరవంతో పాటుగా ఆర్థిక పరిపుష్టిని కూడా అందించే ప్రయత్నం చేస్తాం.

'మనస్వరం' పేరుతో ఒక మహిళా యూట్యూబ్ ఛానల్ ని కూడా ఏర్పాటు చేసుకుంటున్నాం. మాకంటూ ఒక వెబ్ సైట్ ని, యూట్యూబ్ ఛానల్ ని కూడా నిర్వహించుకుంటున్నాం. మహిళా సాహిత్య కారులే జిల్లాల్లో ఉండటం లేదంటూ దుష్ప్రచారం చేస్తున్న తీరుని ఎండగడుతూ వారు రాసిన రచనలతో సహా వివరంగా ప్రతి నెల ఒక జిల్లాలోని మహిళా సాహితీవేత్తల పరిచయాలను సాధికారికంగా 'అక్షరాంజలి' పత్రిక ద్వారా అందరికీ అందిస్తున్నాం. 'బతుకమ్మ' మీద పిహెచ్‌డి స్థాయి కలిగిన 55 మంది వ్యాసాలను 50 మంది అక్షరాంజలి రచయిత్రులతో వ్రాయించి 'ఒక్కొక్క పువ్వేసి చందమామ' అనే పుస్తకాన్ని తీసుకొచ్చి ప్రకృతికి బహుమతిగా అందించాం.

'కరోనాకి రిటర్న్ గిఫ్ట్' పేరుతో యూట్యూబ్లో 700 కి పైగా వీడియో ఆడియో కవితలను నిక్షిప్తం చేసాం. 'కరోనాకి రిటర్న్ గిఫ్ట్' కవితా సంపుటిని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పూర్తి చేయగలిగాం. ఈ పుస్తకం దాదాపు 1600 పేజీలు ఉంటుంది.

ఎక్కడ ఏ ప్రత్యేక సంచిక వెలువడుతుందని తెలిసినా మా రచయిత్రులతో ప్రత్యేక వ్యాసాలు / కథలు / కవితలు రాయిస్తాం .

బాలుర / బాలిక / యువ / అనువాద / కళా విభాగాలు అనుబంధంగా పనిచేస్తూ ఉన్న ఏకైక ప్రపంచవ్యాప్త సంస్థ అక్షరయాన్ కావటం విశేషంగా చెప్పుకోవాలి.

సమాజంలో వేదికలపై కార్యక్రమాల నిర్వాహ సంధానకర్తలుగా, అంటే, యాంకరింగ్ చేసే వారు, తక్కువగా ఉండటం గమనించి అక్షరయాన్ లో ఉన్న యువ రచయిత్రులకు తర్ఫీదు ఇచ్చి, వారిని సమాజానికి అందించేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని కూడా ప్రారంభించాం.

మా కళా విభాగం ద్వారా బతుకమ్మ, బోనాలు, దాండియా ఆటపాటలను అందరికీ నేర్పిస్తున్నాం. సాహితీ విహార యాత్రలు, కవి యాత్రలు నిర్వహిస్తుంటాం.

**తెలుగు సాహితీ ప్రస్థానంలో 'అక్షరయాన్' ఒక నిశబ్ద విప్లవం తీసుకొచ్చింది**

**అక్షరయాన్ – తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్, Reg. No. 402/2022**

ఫ్లాట్ # 1002, రాయల్ పెవిలియన్, RBI క్వార్టర్స్ ప్రక్కన, అమీర్ పేట, హైదరాబాద్, తెలంగాణ. పిన్–500016.

### ఉద్దేశ్యం –

తెలుగు మహిళా సాహితీ మూర్తులకు అవకాశాల కల్పనలు / ఆత్మగౌరవ వేదికలు అందించటం

సంఘటితంగా ఉంటూ సామాజిక చైతన్యాన్ని కలిగించటం

విస్మృతులైన మహిళా సాహితీమూర్తులను గుర్తించటం..గౌరవించటం

### లక్ష్యాలు –

అత్యాచారాలు, అణచివేతల మీద పోరాటం

రచయిత్రులకు ఒక హాస్టల్ వసతి కల్పించటం

ఆడపిల్లలకి అండగా నిలబడటం

సంస్థకు ఉన్న బాలిక / బాలుర సమూహాలని సాహిత్యం వైపు నడిపించటం

### నిర్వహించిన కార్యక్రమాలు –

1500 మంది తెలుగు సాహితీ మూర్తులు ఉన్న ఏకైక సంస్థ.

ఫిబ్రవరి 17 వ తేదీన – ప్రతి ఏడాదీ – బేగంపేట హరిత హొటల్ లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటాము. ఆ రోజే భాషకు సేవ చేసిన ఒక వ్యక్తికి 'పంపకవి' పురస్కారాన్నిఅందజేయటం జరుగుతుంది. ఇప్పటివరకూ శ్రీ కే. శ్రీనివాస్, శ్రీ సుద్దాల అశోక్ తేజ గార్లను ఈ పురస్కారంతో గౌరవించుకున్నాం.

70 ఏళ్ళ పైబడ్డ షష్టిపూర్తి కలాలను మాతృ వందనం పేరుతో సత్కరించుకున్నాం.

షీ టీమ్స్, భరోసా – వారితో కలిసి మహిళా చట్టాల గురించి అవగాహన కలిగిస్తూ, 'హితైషి', 'నింగిని గెలిచిన నేల', 'ఆమె పోలీస్ ఐతే' లాంటి పుస్తకాలను వెలువరించాం.

విత్తనోత్పత్తి మీద రైతులకు అవగాహనని పెంచే విధంగా 'విత్తనం చెప్పిన కథలు', 'బీజస్వరాలు' పేరిట కథా, కవితా సంకలనాలు తీసుకువచ్చాం.

'పసిమొలకలు – రుధిరజ్వాలలు' పేరిట పసిమొగ్గలైన చిన్నారుల మీద జరిగే అత్యాచారాల గురించి, తల్లిదండ్రులు, సమాజం చైతన్యవంతం కావడానికి దోహదపడేలా ఒక పుస్తకాన్ని వెలువరించాం.

'సలాం సైనికా' పేరిట పరమవీరచక్ర పురస్కార గ్రహీతల మీద ఒక పుస్తకం, 'సముజ్వల భారతి' పేరిట భారతదేశ ఖ్యాతిని తెలుపుతూ మరో పుస్తకం అక్షరయాన్ స్వయంగా ప్రచురించింది.

మహిళల కోసం 'బండారు అచ్చమాంబ', 'తరిగొండ వెంగమాంబ', 'కుప్పాంబిక', 'రంగాజమ్మ' సాహితీ పురస్కారాలుబీ యువ, బాలుర, బాలికల పురస్కారాల నిమిత్తం రూ. 5,116.00 చొప్పున ఇస్తున్నాం.

**'అక్షరయాన్' లో చేరటానికి అర్హతలు:**

మహిళలకు మాత్రమే ప్రవేశం

వారు సాహిత్యకారులై ఉండాలి

కుల, మత, వర్గ, ప్రాంతీయ భేదాలు పాటించని వారై ఉండాలి


సంప్రదించాల్సినఈ మెయిల్: aksharayantwwf@gmail.com

సెల్ ఫోన్ నంబర్లు: 99899 28562 / 95501 83143

Postal Address : Flat No: 1002, 'A' Block Royal Pavilion,
Beside of RBI Quarters Ameerpet,
Hyderabad-500016, Telangana.


నింగిని గెలిచిన నేల
BHAROSA


ఆమె పోలీస్ అయితే..
ప్రతిపథం ప్రగతిరథం
(తెలుగు సాహిత్య చరిత్రలో పోలీసుల మీద కవయిత్రులు వ్రాసిన అతిపెద్ద కవితా సంకలనం)
POLICE
తెలంగాణ రాష్ట్ర పోలీసు మహిళా భద్రతా విభాగం సంయుక్త ప్రచురణ


హితైSHE
షీటీమ్స్‌కు 78 మంది కవయిత్రుల నీరాజనం
ఉమెన్ సేఫ్టీ వింగ్ తెలంగాణ పోలీస్


సలాం సైనికా!
A POETIC TRIBUTE
TO THE PARAM VEER CHAKRA SOLDIERS
BY 45 TELUGU POETESS
అక్షరయాన్ (తెలుగు ఉమెన్ రైటర్స్ ఫోరం)
ప్రచురణ


పసిమొలకలు - రుధిరజ్వాలలు...
కవితా సంపుటి
అక్షరయాన్ TWWF
Telugu Women Writers Forum
హైదరాబాద్


సముజ్జ్వల భారతి
అక్షరయాన్ (తెలుగు ఉమెన్ రైటర్స్ ఫోరం)
ప్రచురణ


పూలసింగిడి
తెలంగాణ జాగృతి


అక్షరయాన్ తెలుగు విమెన్ రైటర్స్
ఫౌండేషన్ ఆధ్వర్యంలో
అక్షరయాన్ ఆదిలాబాద్ నేతృత్వంలో
కవిత్వం
అఆ
(అక్షరాలా ఆదిలాబాద్!)
అక్షరయాన్ TWWF ప్రచురణలు


తెలంగాణ రాష్ట్రం
విత్తనోత్పత్తి & విత్తన ధృవీకరణ సంస్థ
విత్తనం చెప్పిన కథలు
విత్తనం చెప్పిన కథలు


వినియోగం


ఆశాదీపం


ఆశ


ఒక్కొక్క పువ్వేసి సందమామ...
(బతుకమ్మపై 55 మంది రచయిత్రుల వ్యాస సంకలనం)
భాషా సాంస్కృతిక శాఖ
తెలంగాణ ప్రభుత్వం


బీజస్వరాలు


ధిక్కార


అక్షరయాన్ TWWF
SPEAKER
శ్రీ తెన్నేటి చంద్రహాస్ గారు
MS..Counselling Psychologist &

THE HINDU

# Contributors to growth of Telugu felicitated



Participants at the International Day of Mother Language in Hyderabad on Sunday. • RAMAKRISHNA G

SPECIAL CORRESPONDENT
HYDERABAD

Speakers at a meeting organised to mark the International Day for Mother Language underscored the contribution of women as carriers of language to younger generations.

The meeting was organised by Aksharyaan Telugu Women Writers Forum. About 130 of them attended Sunday's meeting where five people who contributed immensely to the development of Telugu were felicitated.

They included a Dalit poet from Mahbubabad Yakamma, Bade Saheb, Sheikh Haseena from Tirupati, Dr. Tirumala Srinivasa Arya and Dr. Praveen Sharma.

MONDAY, FEBRUARY 22, 2021


అక్షరయాన్
తెలుగు రచయిత్రుల / కవయిత్రుల సమాఖ్య




అక్షరయాన్
తెలుగు రచయిత్రుల / కవయిత్రుల సమాఖ్య





















అక్షరయాన్


2+2 A/C Executive Coach
ATA
















నోముల సత్యనారాయణ వేదిక




K.L.N.PRASAD AUDITOR


K.L.N.PRASAD AUDITORIUM




తెలంగాణ ప్రభుత్వం
వ్యవసాయ మరియు సహకార శాఖ
తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ లి.
ఆధ్వర్యంలో
మహిళా సాహితీవేత్తలకు
విత్తన అవగాహన
సదస్సు
21 డిసెంబర్ 2019, ఉదయం 10.30 గంటలకు




Awareness Programme
for Women Writers
Seed and Seed Production :
An Overview

గౌ॥ శ్రీ సిహెచ్.విద్యాసాగర్‌రావు గారి

నేతృత్వంలో

అక్షరయాన్

సారధ్యంలో

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

ముఖ్య అతిథి:

**గౌ॥ శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు గారు**

పూర్వ గవర్నర్, మహారాష్ట్ర

అధ్యక్షులు:

**డా. తంగెడ కిషన్ రావు గారు**

ఉపాధ్యక్షులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

విశిష్ట అతిథి:

**శ్రీ వి.వి లక్ష్మీనారాయణ గారు, ఐ.పి.ఎస్.(రి)**

పంపకవి పురస్కార గ్రహీత:

**శ్రీ కె. శ్రీనివాస్ గారు**

సంపాదకులు, ఆంధ్రజ్యోతి

వేదిక:
టూరిజం ప్లాజా హోటల్,
బేగంపేట్, హైదరాబాద్

తేది:
21 ఫిబ్రవరి 2022
ఉదయం 10.30 ని.

# పురస్కారం పొందుతున్న సాహిత్య స్రష్టలు

1. డా. వడ్డేపల్లి కృష్ణ
2. డా.యద్దనపూడి రెడ్డి శ్యామల
3. డా. రాధా కుసుమ
4. డా. సి. శశిబాల
5. ముచ్చర్ల రజని శకుంతల
6. ఘాలి లలిత ప్రవల్లిక
7. భూదేవి
8. ఆనంద్ విరించి
9. శ్రీ చందన
10. ఎండి. సమ్రీన్

# ఆవిష్కరించబడుతున్న పుస్తకాలు

| | | | |
|---|---|---|---|
| 1. | కృష్ణశాస్త్రి సాహిత్యం | :: | సూరి సీతారామయ్య |
| 2. | రేపటి తరం సైయింటిస్ట్ | :: | పి.యస్.ఎం.లక్ష్మి |
| 3. | తిరుప్పావై కవితలు | :: | వేముల ప్రేమలత |
| 4. | వాణీ శతకము | :: | వనజ వల్లంభట్ల |
| 5. | కవితా స్రవంతి | :: | వై. మంజులత |
| 6. | హవేలి | :: | లలితా వర్మ |
| 7. | కనకాంబరాలు | :: | అయినంపూడి శ్రీలక్ష్మి & సుధా శేఖర్ |
| 8. | సామాన్యులలో మాన్యులు | :: | డా. గురజాడ శోభా పేరిందేవి |
| 9. | జోడెడ్ల బండి | :: | బొమ్ము విమల |



# వ్యక్తిగత దూషణలు ఆపండి!



## అక్షరానికి ప్రాణం పోస్తున్న రచయిత్రుల "అక్షరయాన్"






## విద్యార్థులు ఐదేళ్లు విధిగా మాతృభాషను అభ్యసించాలి

సోమాజిగూడ, న్యూస్‌టుడే: తెలుగు భాషను విశ్వవ్యాప్తం చేసేందుకు ప్రస్తుత తెలుగు విశ్వవిద్యాలయాన్ని ప్రపంచ తెలుగు విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేయాలని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. దీని వల్ల వివిధ దేశాల్లో ఉంటున్న తెలుగు వారు మాతృభాషలో డిప్లొమోలు, డిగ్రీలు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. అక్షరయాన్ ఆధ్వర్యంలో బేగంపేటలోని హరిత ప్లాజా హోటల్‌లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఐదేళ్ల పాటు కచ్చితంగా మాతృభాష చదివే విధంగా కేంద్రం విద్యా విధానాల్లో తగిన మార్పులు చేయాలని కోరారు. అనంతరం ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాసను 'పంప కవి' పురస్కారంతో సత్కరించారు. సాహితీ ప్రముఖులు డా.వక్కేపల్లి కృష్ణ, డా.యద్దనపూడి రెడ్డి శ్యామల, డా.రాధా కుసుమ, డా.సి.శశికళలకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు తంగెడ కిషన్‌రావు, విశ్రాంత ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యాసాగర్‌రావు, చిత్రంలో లక్ష్మీనారాయణ, కె. శ్రీనివాస్, కిషన్‌రావు










అక్షరయాన్
తెలుగు రచయిత్రుల / కవయిత్రుల










తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్
2022-2023








అక్షరయాన్
సారథ్యంలో
అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం
ముఖ్యఅతిథి : మాన్యశ్రీ బండారు దత్తాత్రేయులు గారు, గవర్నర్, హర్యానా
విశిష్టఅతిథి : మాన్యశ్రీ సిహెచ్.విద్యాసాగర్ రావు గారు, పూర్వ గవర్నర్, మహారాష్ట్ర
గౌరవ అతిథి : శ్రీ చెల్లప్ప గారు, ఐ.ఏ.ఎస్.(రి.), అడిషనల్ చీఫ్ సెక్రెటరీ (రి.)
పంపకవి పురస్కార గ్రహీత : శ్రీ సుద్దాల అశోక్ తేజ గారు, జాతీయ సినీ గేయ రచయిత
అధ్యక్షులు : అయినంపూడి శ్రీలక్ష్మి అక్షరయాన్ వ్యవస్థాపకురాలు
సాదర స్వాగతం
21 ఫిబ్రవరి 2023, ఉ॥ 10.30 గం॥లకు
టూరిజం ప్లాజా హోటల్, బేగంపేట్, హైదరాబాద్


అక్షరయాన్
తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్
నిర్వహణలో
అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సంబురం
విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో సాహితీ సమాలోచనలు
ముఖ్య అతిథి : మాన్యశ్రీ సిహెచ్.విద్యాసాగర్ రావు గారు, పూర్వ గవర్నర్, మహారాష్ట్ర
ఆత్మీయ అతిథి : శ్రీమతి స్నేహిత గారు, రీజనల్ పాస్పోర్ట్ ఆఫీసర్
విశిష్ట అతిథి : 'లోక కవి' శ్రీ అందెశ్రీ గారు, పంపకవి పురస్కార గ్రహీత
అధ్యక్షులు : అయినంపూడి శ్రీలక్ష్మి అక్షరయాన్ వ్యవస్థాపకురాలు
సాదర స్వాగతం
21 ఫిబ్రవరి 2024, ఉ॥ 10.00 గం॥లకు
టూరిజం ప్లాజా హోటల్, బేగంపేట్, హైదరాబాద్


అక్షరయాన్
తెలుగు రచయిత్రుల / కవయిత్రుల సమాఖ్య
అంతర్జాతీయ
మాతృభాషా దినోత్సవం
ముఖ్యఅతిథి : గౌ॥ శ్రీ సిహెచ్.విద్యాసాగర్ రావు గారు, పూర్వ గవర్నర్, మహారాష్ట్ర
అధ్యక్షులు : డా॥ తంగెడ కిషన్ రావు గారు, ఉపాధ్యక్షులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
విశిష్టఅతిథి : శ్రీ వి.వి.లక్ష్మీనారాయణ గారు, ఐ.పి.ఎస్.(రి.)
పంపకవి పురస్కార గ్రహీత : డా॥ కె.శ్రీనివాస్ గారు, సంపాదకులు, ఆంధ్రజ్యోతి
21 ఫిబ్రవరి 2022, ఉ॥ 10.30 గం॥లకు
టూరిజం ప్లాజా హోటల్, బేగంపేట్, హైదరాబాద్


హోటల్ ది ప్లాజా
Hotel The Plaza


అక్షరయాన్
తెలుగు రచయిత్రుల / కవయిత్రుల సమాఖ్య
అంతర్జాతీయ















మానవి

హైదరాబాద్ 5

నవతెలంగాణ

బుధవారం 19 ఏప్రిల్ 2023

# రచనల్లో నైతిక విలువలుండాలి

ఆంధ్రప్రభ



# సమాజ వికాసమే లక్ష్యంగా.... అక్షరయాన్... మూడేళ్ల ప్రయాణం!





[illegible]

- డా. రాయారావు సూర్యప్రకాశ్‌రావు
94410 46839

Date: 11/07/2022, Edition: Telangana , Page: 4
Source : https://epaper.prabhanews.com/

నవతెలంగాణ

5 హైదరాబాద్ నవతెలంగాణ మానవి
ఆదివారం 6 నవంబర్ 2022

[illegible]



# అలుపెరుగని 'అక్షరయానం'









[illegible]

- నవీన




అక్షరయాన్


అక్షరయాన్
అంతర్జాతీయ
మాతృభాషా దినోత్సవం


అక్షరయాన్


అక్షరయాన్
అంతర్జాతీయ














అక్షరయాన్






ZEDS BOOK CENTRE




అక్షరయాన్
పుస్తక విక్రయశాల


అక్షరయాన్
పుస్తక విక్రయశాల




అక్షరయాన్




అక్షరయాన్
TWWF


అక్షరయాన్
తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్
రి.నెం. 402/2022




TWWF















Kids
Kids
Shot on OnePlus


ABHYUDAYA
HIGH SCHOOL
BAKARAM, HYD
DERABAD


రిషత్ ప్రాథమిక పాఠశాల


VKids
VKIDS PLAY & HIGH SCHOOL


VKids
VKIDS PLAY & HIGH SCHOOL



# మాతృభాషా ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి

- మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు..
- ప్రముఖ కవి అందెశ్రీకి పంపకవి పురస్కారం ప్రదానం

సనత్‌నగర్: మాతృభాష ఔన్నత్యాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు అన్నారు. అక్షయాన్ తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బేగంపేటలోని టూరిజం ప్లాజా హోటల్‌లో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ కవి అందెశ్రీకి పంపకవి పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ప్రపంచంలో 40 శాతం మంది తమ మాతృభాషలో చదవలేకపోతున్నారన్నారు. ఫిబ్రవరి 21న ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషా దినోత్సవం జరుపుకుంటున్నామని, కేవలం వేడుకలకే పరిమితం కాకుండా తెలుగు బాష గొప్పతనాన్ని నేటి యువతకు చేరేలా కవులు, రచయితలు తమ కలాలకు పదునుపెట్టాలన్నారు. లిపిలో కొరియా బాష తర్వాత తెలుగు భాషకు అంత ప్రాధాన్యం ఉందన్నారు. తెలుగు భాషకు అద్భుతమైన వ్యాకరణం ఉందన్నారు. స్వర్గీయ పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో స్పానిష్ దేశానికి చెందిన వారు ఇంటర్వ్యూ చేసేందుకు రాగా వారితో పీవీ ఆంగ్లంలో మాట్లాడగా వారికి ఇంగ్లిష్ రాకపోవడంతో స్పానిష్‌లో ప్రశ్నలు అడిగారన్నారు. పీవీ సైతం స్పానిష్ భాషలో సమాధానాలు చెప్పడంతో వారు పీవీ బహుభాషా పాండిత్యాన్ని కొనియాడారని గుర్తుచేశారు. ప్రభుత్వాలు విద్య, వైద్యం కోసం అధికంగా నిధులు ఖర్చు చేయాలన్నారు. తెలుగులో మంచి రచనలు చేసి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. వచ్చే ఏడాది మాతృభాషా దినోత్సవం విదేశాల్లో నిర్వహించి తెలుగు భాష ఖ్యాతిని చాటి చెప్పాలన్నారు.

**అందరిదీ తెలంగాణ: పంపకవి పురస్కార గ్రహీత అందెశ్రీ..**

''ఒక్కడు లెక్కలేసుకుంటే తెలంగాణ వచ్చింది కాదని..పురుడు పోసుకున్న పసికూనల నుంచి కాటికి కాలుసాచే వారు పోరాడితే వచ్చిందే తెలంగాణ..అందరిదీ తెలంగాణ..ఐదేళ్లు కాకపోతే పదేళ్లు ఏలుకోండి..ఎల్లకాలం ఏలడానికి ఎవరి తాత జాగీరు కాదు'' అంటూ పంపకవి పురస్కార గ్రహీత అందెశ్రీ అన్నారు. తనకు తన భాష తప్ప మరో భాష రాదన్నారు. ''నా ఊరు తెలంగాణ..నా పేరు తెలంగాణ..నా తల్లి తెలంగాణ..నా నిలువెల్లా తెలంగాణ..నా పాట తెలంగాణ..సై ఆట తెలంగాణ'' అని తనదైన శైలిలో భాషా గొప్పతనాన్ని వివరించారు. నైజామోడికి పైజామా ఊడగొట్టింది..రజాకార్ల మూకలను తరిమికొట్టింది..గడీలకు అగ్గిపెట్టింది..రాజరికానికి ఘోరీ కట్టింది తెలంగాణ అన్నారు. తెలంగాణ అంటే పిడికిలి మట్టి కాదని, పోరాటాల గడ్డ అన్నారు. ఒక్కరి వల్ల తెలంగాణ రాలేదని, గతంలోనే సారుకు చెబితే ఏడేళ్లు నాతో మాట్లాడలేదన్నారు అనంతరం తెలుగు భాషకు సేవ చేసిన వంశీరామరాజు, నేటినిజం దేవదాస్, సరోజ, చెన్నమనేని పద్మజ, సుధామలను సన్మానించారు. కార్యక్రమంలో రీజనల్ పాస్‌పోర్ట్ అధికారి జొన్నలగడ్డ స్నేహజ, అక్షరయాన్ వ్యవస్థాపకురాలు శ్రీలక్ష్మి, ప్రతినిధులు సమ్మెట విజయ, యశోధ, మల్లీశ్వరి, విశ్వైకం, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.



అందెశ్రీ కి అవార్డు అందజేస్తున్న మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు

మన తెలంగాణ
గురువారం 19, అక్టోబర్ 2023
www.manate



## రాష్ట్రపతి నిలయంలో బతుకమ్మ వేడుకలు

మన తెలంగాణ / హైదరాబాద్ : బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం వివిధ ఫోరమ్‌ల నుంచి సుమారు 560 మంది మహిళలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, అక్షరయన్ అనే మహిళా రచయితల సంఘం, ఎన్ఐఈపిఐడి నుండి బుద్ధిమాంద్యం ఉన్న పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు రాష్ట్రపతి నిలయం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు ఆనందోత్సాహాలతో బతుకమ్మను ఆదారు. ఈ వేడుకలతో రాష్ట్రపతి నిలయం కోలాహలంగా, పండుగలా కనిపించింది.

## ఎకె తెలుగు మీడియా, ముంబై

**AK TELUGU MEDIA, Mumbai**

అశోక్ కంటే, వ్యవస్థాపకులు, -9920155702

"MOBILE-21 విజయవంత కార్యక్రమం" 5.3.2021 - 417 DIRECTED - SHIVA I

MOBILE-21 విజయవంత కార్యక్రమం Paidi Jayraj Preview Theater - Ravindra Bharathi - Hyderabad



SRI INAMPUDI SRILAXMI GARU - FOUNDER AKSHARAYAN
ALL INDIA RADIO ANNOUNCER. HYDERABAD

CHIEF GUEST :- DR MAMIDI HARI KRISHNA GARU
SPECIAL GUEST :- SMT.SRILAXMI GARU
ADVISOR & MEDIA GUEST(MUMBAI) :- ASHOK KANTE GARU
CAST & CREW :- ADEPU PRATHAP & FAMILY.
KANTE ASHOK. MANCHE SAVITHA
CAMERAMAN :- NISHANT.
WRITTEN-PROCESSED - DIRECTED BY SHIVA I



SUBSCRIBE : AK TELUGU MEDIA YOUTUBE CHANNEL

## సమ'కాలిన' సమస్యలకు సరైన అయింట్మెంట్ అయినంపూడి కవిత్వం









## ప్రపంచ 'తెలుగు వర్సిటీ'గా అభివృద్ధి చేయాలి

- అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో సీహెచ్ విద్యాసాగర్‌రావు

# రాష్ట్రపతి నిలయంలో బతుకమ్మ వేడుకలు



రాష్ట్రపతి నిలయంలో
బతుకమ్మ ఆడుతున్న మహిళలు

రసూల్‌పురా: 'ఒక్కేసి పువ్వేసి చంద మామా.. చిత్తు చిత్తుల బొమ్మా శివుడి ముద్దుల గుమ్మ'... వంటి బతుకమ్మ పాటలతో రాష్ట్రపతి నిలయం మార్మోగింది. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా బతుకమ్మ పండుగను బొల్లారం రాష్ట్రపతి నిలయంలో బుధవారం ఘనంగా నిర్వ హించారు. రకరకాల పూలతో తయారు చేసిన బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ పద్ధతిలో నృత్యాలు చేస్తూ ఆడి పాడి బతుకమ్మ విశిష్టతను వివరించారు. రాష్ట్రపతి నిలయం పరిపాలన అధికారి రజనీప్రియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సీపీడ్ సంస్థకు చెందిన మేధో వైకల్యం గల పిల్లలు, లయన్స్‌క్లబ్, రోటరీ క్లబ్ అక్షరయాన్ అనే మహిళా రచయితల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# బతుకమ్మకు కవితా గానం

- రికార్డు స్థాయిలో 361 మంది కవయిత్రులతో కవిసమ్మేళనం



రవీంద్రభారతి, సెప్టెంబర్ 30 (ఆంధ్రజ్యోతి): [illegible]

బతుకమ్మ ఆటలు..

[illegible]

# బాలికల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంచేలా కృషి

## 'నింగిని గెలిచిన నేల' కథల సంపుటి ఆవిష్కరణలో ఎడిజిపి స్వాతిలక్రా



మనతెలంగాణ/హైదరాబాద్ : నింగిని గెలిచిన నేల కథల సంపుటిని ఎడిజిపి స్వాతి లక్రా బుధవారం నాడు మహిళా భద్రత కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈక్రమంలో మహిళలపై జరిగే హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళా భద్రత భరోసా, బాధ్యత అనే అంశంపై మహిళా భద్రత విభాగం బుధవారం నాడు సదస్సును నిర్వహించారు. తెలుగు ఉమెన్ రైటర్స్ ఫోరం, అక్షరయాన్ల సంయుక్త నిర్వహణలో జూమ్ మీటింగ్ ద్వారా నిర్వహించిన ఈ సదస్సులో 'నింగిని గెలిచిన నేల' అనే 50 కథల సంపుటిని మహిళా భద్రతా విభాగం అడిషనల్ డి.జి స్వాతి లక్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎడిజిపి స్వాతిలక్రా మాట్లాడుతూ రేపటి మహిళలైన నేటి బాలికల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం, సంపూర్ణ మూర్తిమత్వం పెంచేందుకు రాష్ట్ర మహిళా భద్రతా విభాగం కృషి చేస్తుందని తెలిపారు. ఇందుకుగాను ప్రత్యేక బాలిక విభాగాన్ని కూడా ప్రారంభించనున్నామని, బాగా రాయగలిగిన, పాడ గలిగిన పలు కళా రంగాల్లో ప్రవేశం ఉన్న బాలికలకు చట్ట, న్యాయపరమైన అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. అటవి రక్షణ, ఆడ పిల్లల మీద వివక్ష అనే అంశంపై పాటల పోటీలు, కరోనా అంశంగా కవితల పోటీలు నిర్వహించామని, దీనితో పాటు పలువురు రచయిత్రిలు రాసిన 50 కథలతో కూడిన నింగిని గెలిచిన నేల అనే పుస్తకాన్ని కూడా ఈ సందర్భంగా ఆవిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్ సమీక్షించారు. అనంతరం డి.ఐ.జి బి.సుమతి మాట్లాడుతూ బాలిక విభాగానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఐదుగురు భిన్న కళారంగాలకు చెందిన అమ్మాయిలైన అద్వైతనాయుడు, కర్రీ రేణిత, కృతివెంటి హేమలత, శ్రీచందన, హన్సికలను ఎంపిక చేసినట్లు వివరించారు. మహిళలు, పిల్లల సంరక్షణ, భద్రతా, వికాసానికి రాష్ట్ర మహిళా భద్రతా విభాగం నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. ఈ జూమ్ సదస్సులో మ్యూజిక్ డైరెక్టర్ శ్రీలేఖ, వాణి దేవులపల్లి, రమాదేవి కులకర్ణి, గురజాడ శోభ పేరిందేవి, సుజాత శేఖర్, సమ్మెట విజయ, యాకమ్మ, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

# గౌరమ్మా.. ఇంటింటా కొలువై ఉండమ్మా





రాష్ట్రపతి నిలయంలో జరిగిన వేడుకల్లో బతుకమ్మలతో మహిళలు ● ఫాబెల్ గార్డెన్స్ హైస్కూల్‌లో విద్యార్థులు, కాలనీ వాసులు

ఆల్వాల్, న్యూస్‌టుడే: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిలయం అధికారి రజనీప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లయన్స్, రోటరీ క్లబ్‌లకు చెందిన మహిళలు పాల్గొని ఆటపాటలతో ఆకట్టుకున్నారు.

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: బతుకమ్మ పండగను తూర్పు ఆనంద్‌బాగ్ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లోని ఫాబెల్ గార్డెన్స్ హైస్కూల్‌లో బుధవారం ఆనందోత్సాహాలతో నిర్వహించారు. పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీవాసులతో కలిసి పండగ సంబరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇందుమతి, నిర్వాహకురాలు వినూతన, ప్రధానోపాధ్యాయురాలు వికాసిత తదితరులు పాల్గొన్నారు.

# మౌనంగా భరించవద్దు



# ఆంధ్రజ్యోతి

## అక్షరయాన్ పురస్కారాలు ప్రదానం



ఈనాడు

epaper.eenadu.net

## అక్షరయాన్ సభలో ఉమ్మడి జిల్లా కవయిత్రులు



Date : 22/02/2021 EditionName : TELANGANA ( YADADRI BHUVANAGIRI ) PageNo : 02

## ఫిర్యాదోస్తే ఆకతాయిల పనిపడతాం



అక్షరయాన్

నారీలోకానికి అండగా మహిళా భద్రతా విభాగం

# ఆపత్తు, ఆత్మీయత, ఆకాంక్షల కలబోత!

There is a pleasure in the pathless woods,
There is a rapture on the lonely shore,
There is society, where none intrudes,
By the deep sea, and music in its roar:
I love not man the less, but Nature more

Lord Byron

Lord Byronగా ప్రసిద్ధికెక్కిన George Gordon Byron (1788-1824) ...



You lack a foot to travel?
Then journey into yourself!
And like a mine of rubies
receive the sunbeams' print!

Out of yourself - such a journey
will lead you to your self,
It leads to transformation
of dust into pure gold!



మామిడి హరికృష్ణ
8008005231

మన తెలంగాణ Mon, 18 January 2021 https://epaper.manatelangana.news/c/57794302

## విద్యార్థులు ఐదేళ్లు విధిగా మాతృభాషను అభ్యసించాలి




మాట్లాడుతున్న విద్యాసాగర్‌రావు, చిత్రంలో లక్ష్మీనారాయణ, కె. శ్రీనివాస్, కిషన్‌రావు

సోమాజిగూడ, న్యూస్‌టుడే: తెలుగు భాషను విశ్వవ్యాప్తం చేసేందుకు ప్రస్తుత తెలుగు విశ్వ విద్యాలయాన్ని ప్రపంచ తెలుగు విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేయాలని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. దీని వల్ల వివిధ దేశాల్లో ఉంటున్న తెలుగు వారు మాతృభాషలో డిప్లొమోలు, డిగ్రీలు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. అక్షరయాన్ ఆధ్వర్యంలో బేగంపేటలోని హరిత ప్లాజా హోటల్‌లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఐదేళ్ల పాటు కచ్చితంగా మాతృభాష చదివే విధంగా కేంద్రం విద్యా విధానాల్లో తగిన మార్పులు చేయాలని కోరారు. అనంతరం ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్‌ను 'పంప కవి' పురస్కారంతో సత్కరించారు. సాహితీ ప్రముఖులు డా.వడ్డేపల్లి కృష్ణ, డా.యద్దనపూడి రెడ్డి శ్యామల, డా.రాధా కుసుమ, డా.సి.శశికళలకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు తంగెడ కిషన్‌రావు, విశ్రాంత ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 'సాహిత్యంలో మనకు నోబెల్ బహుమతి రావాలి'

**మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు ఆకాంక్ష**

[illegible]

# అడిగితేనే సలహాలివ్వాలి!

**ఈ రోజుల్లో సలహాదారులను అడిగేవాళ్లు ఎక్కడున్నారు?.. ఎన్నికల్లో భాషపై ఇచ్చే హామీలను నమ్మాలా.. వద్దా?**

**ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి.. అంతర్జాతీయ తెలుగు వర్సిటీని ఏర్పాటు చేయాలి: విద్యాసాగర్‌రావు**



విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న రమణాచారి, విద్యాసాగర్‌రావు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించి, తెలుగు వారిని కొనియాడిన చోట తెలుగుకు సరైన గుర్తింపు రాకపోవడం దురదృష్టకరమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణాచారి అన్నారు. సలహాదారులంటే అడిగితేనే సలహాలు ఇవ్వాల్సిన వాళ్లని, ఈ రోజుల్లో అసలు సలహాలు అడిగేవారు ఎక్కడున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్షరయాన్ తెలుగు విమెన్ రైటర్స్ ఫోరం వారు బేగంపేట హరితా ప్లాజాలో ఆదివారం మాతృభాషాదినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమణాచారి మాట్లాడారు. తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసే అవకాశం ఉన్న వాళ్లు కూడా ఏళ్లు గడుస్తున్నా చేయడం లేదని, చూస్తుండగానే 2021 కూడా వచ్చేసిందని అన్నారు. "మళ్లీ ఎన్నికలు వచ్చేస్తాయి, అప్పుడు కూడా మాతృభాషపై హామీలు ఇస్తే.. నమ్మాలా? నమ్మకూడదా?" అని అంటూనే.. రాజకీయాల వైపు వెళ్లకుండా ప్రస్తుతానికి దాన్ని వదిలిపెడదామంటూ

మిగతా 2వ పేజీలో..



అందెశ్రీ దంపతులను సన్మానిస్తున్న విద్యాసాగర్‌రావు. చిత్రంలో అయినంపూడి శ్రీలక్ష్మి, జొన్నలగడ్డ స్నేహజ

## మాతృభాష మనలో ఉత్తేజాన్ని పెంచుతుంది

**మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు**

సోమాజిగూడ, న్యూస్‌టుడే: 'మాతృభాషకు ఉన్న [illegible] దేనికీ ఉండదు. ఆ భాషలో కూడిన రచనలు, పద్యాలు మనలో ఉత్తేజాన్ని పెంచుతాయి' అని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు అన్నారు. బుధవారం హైదరాబాద్ బేగంపేటలోని హరిత ప్లాజా హోటల్‌లో అక్షరయాన్ (తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ కవి అందెశ్రీని, ఆయన సతీమణిని విద్యాసాగర్‌రావు, ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ, అక్షరయాన్ వ్యవస్థాపకురాలు అయినంపూడి శ్రీలక్ష్మి సువర్ణ కంకణంతో సత్కరించారు. రచయిత్రులు రాసిన 21 పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మాతృభాష కోసం జరిగిన ఉద్యమాన్ని గుర్తుచేసుకోవాలన్నారు. ప్రపంచంలో మాతృభాషలు ఆరేడు వందలుంటే వాటిలో రెండేసి [illegible] అంతరిస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఈరోజుల్లో పలువురు పదోతరగతి విద్యార్థులు కూడా తెలుగులో తమ పేరు, ఇంటి పేరు సరిగా రాయలేని స్థితిలో ఉన్నారన్నారు. అక్షరయాన్ ఆధ్వర్యంలో రచయిత్రులు మాతృభాషను ప్రోత్సహించేలా మరిన్ని పుస్తకాలు రాయాలని పిలుపునిచ్చారు. అందెశ్రీ తనదైన శైలిలో 'నా ఊరు తెలంగాణ, నా పేరు తెలంగాణ, నా తల్లి తెలంగాణ, తనువెల్లా తెలంగాణ, నా పాట తెలంగాణ' అంటూ మాట్లాడారు. కార్యక్రమంలో తెలుగు భాషాభిమానులైన డా.వంశీ రామరాజు, సుధామ, బైస దేవదాస్, డా.బండ సరోజన, డా.చెన్నమనేని పద్మజ, అక్షరయాన్ ఉపాధ్యక్షురాలు సమ్మెట విజయ, ప్రతినిధులు యశోద, మల్లీశ్వరి, [illegible] తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు తలసాని, సత్యవతి, శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా మహిళా దినోత్సవ పురస్కారాన్ని అందుకుంటున్న అయినంపూడి శ్రీలక్ష్మి,

# వ్యక్తిగత దూషణలు ఆపండి!

- మాతృ భాషాభివృద్ధిపై శ్రద్ధ చూపండి
- తెలుగు రాష్ట్రాల సీఎంలకు విద్యాసాగర్‌రావు హితవు
- ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్‌కు 'పంపకవి పురస్కారం'



జ్యోతి వెలిగించి సమావేశాన్ని ప్రారంభిస్తున్న విద్యాసాగర్‌రావు, తదితరులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలుగు భాషాభివృద్ధిపై శ్రద్ధ పెట్టాలని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు అన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వ్యక్తిగత దూషణలు, తిట్ల పురాణాలు ఆపాలని హితవు పలికారు. మాతృ భాషా పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలు నిలదీయాలని సూచించారు. తెలంగాణలో అంతర్జాతీయ విజ్ఞాన కేంద్రాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. తెలుగునాట జిల్లాకో సాహిత్య పీఠాన్ని నెలకొల్పి, తెలుగు భాష వికాసానికి కృషి చేయాల్సిన అవసరముందని చెప్పారు. అక్షరయాన్ ఆధ్వర్యంలో సోమవారం బేగంపేటలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యాసాగర్‌రావు, తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్‌రావు, విశ్రాంత ఐపీఎస్ వీవీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. 'ఆంధ్రజ్యోతి' సంపాదకుడు కె.శ్రీనివాస్‌కు 'పంపకవి పురస్కారాన్ని' ప్రదానం చేయడంతో పాటు శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. అనంతరం విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ప్రాచీన భాషా అధ్యయన కేంద్రాన్ని హైదరాబాద్‌లోనూ ప్రారంభించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. తెలుగు వర్సిటీని అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా మార్చాలన్నారు. అందుకు కేంద్రం తోడ్పాటునందించాలని కోరారు. తెలుగు వర్సిటీ అనుబంధ కేంద్రం 'మన బడి' ద్వారా ఏటా అమెరికా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశాల్లోని సుమారు 10 వేల మంది ప్రవాస భారతీయుల పిల్లలు తెలుగు నేర్చుకుంటున్నారని ఆచార్య కిషన్‌రావు తెలిపారు. తెలుగు సాహిత్య చరిత్రలో పంపకవి పాత్రను వివరించారు. తమిళనాడు, మహారాష్ట్ర ప్రజలతో పోలిస్తే తెలుగువారికి మాతృభాషపై మమకారం చాలా తక్కువని లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు మాధ్యమంలో చదువుకోవడం వల్లే తాను మరో ఐదు భాషలను సులువుగా నేర్చుకోగలిగినట్లు చెప్పారు. ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం తెలుగు భాషకు వచ్చిన ప్రమాదమేమీ లేదు. కానీ, మాతృభాష విషయంలో ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యమే ఆందోళనకరం' అని వ్యాఖ్యానించారు. సామాజిక, డిజిటల్, సినిమా మాధ్యమాల ద్వారా ప్రపంచంలో తెలుగుభాషకు అనుసంధానం పెరిగిందని చెప్పారు. తెలుగుకు ఆది అక్షరాన్ని ఇచ్చిన పంపకవి పేరిట పురస్కారాన్ని అందుకోవడం తనకు ఆనందంగా ఉందన్నారు. సినీగేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ, యద్దనపూడి రెడ్డిశ్యామల, రచయితలు ముచ్చర్ల రజనీ శకుంతల, ఆనంద్ విరించి, రాధా కుసుమ, సి.శశిబాల, పూలి లలితా ప్రవల్లిక, భూదేవితో పాటు గేయ, వచన కవిత్వం రాస్తున్న ఇంటర్ విద్యార్థినులు శ్రీచందన, సమ్రీన్‌కు 'సాహిత్య స్రష్టలు' పురస్కారాలను ప్రదానం చేశారు. బిన్నూరి రామ చేతన్ రాసిన 'అక్షర చైతన్యం' సంపుటితో పాటు మరో తొమ్మిది పుస్తకాలను సభలో ఆవిష్కరించారు. అక్షరయాన్ నిర్వాహకురాలు అయినంపూడి శ్రీలక్ష్మిని అతిథులు అభినందించారు. కాగా, ఉద్ధవ్ ఠాక్రే తనకు మంచి మిత్రుడని.. ప్రజాస్వామ్య దేశంలో ఎవరు ఎవరినైనా కలవచ్చని విద్యాసాగర్‌రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ మహారాష్ట్ర పర్యటనపై కొందరు విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీకి పోలయ్యే ఓట్లన్నీ చెక్కుచెదరలేదని, మిగిలిన కొన్ని ఓట్ల కోసమే ఇతర పార్టీల మధ్య పోటీ అని అన్నారు.



United in Letter and Spirit

Aksharyaan, a Telangana-based women writers' forum, aims at promoting local culture while raising pertinent questions to the powers that be

AKSHARYAAN'S INNOVATIVE LITERARY PROJECTS



రాజ్‌భవన్ ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో భాగంగా మహిళా ఉద్యోగులకు చీరలు పంపిణీ చేస్తున్న గవర్నర్ డా.తమిళిసై సౌందర రాజన్



అయినంపూడి లక్ష్మి ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో బతుకమ్మ పేర్చిన సిబ్బంది

## 'బతుకమ్మ' చిత్రాలు గీయడం అద్భుతం

# అడిగితేనే సలహాలివ్వాలి!

**ఈ రోజుల్లో సలహాదారులను అడిగేవాళ్లు ఎక్కడున్నారు?.. ఎన్నికల్లో భాషపై ఇచ్చే హామీలను నమ్మాలా.. వద్దా?**

**ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి.. అంతర్జాతీయ తెలుగు వర్సిటీని ఏర్పాటు చేయాలి: విద్యాసాగర్‌రావు**



విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న రమణాచారి, విద్యాసాగర్‌రావు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించి, తెలుగు వారిని కొనియాడిన చోట తెలుగుకు సరైన గుర్తింపు రాకపోవడం దురదృష్టకరమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణాచారి అన్నారు. సలహాదారులంటే అడిగితేనే సలహాలు ఇవ్వాల్సిన వాళ్లని, ఈ రోజుల్లో అసలు సలహాలు అడిగేవారు ఎక్కడున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్షరయాన్ తెలుగు విమెన్ రైటర్స్ ఫోరం వారు బేగంపేట హరితా ప్లాజాలో ఆదివారం మాతృభాషాదినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమణాచారి మాట్లాడారు. తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసే అవకాశం ఉన్న వాళ్లు కూడా ఏళ్లు గడుస్తున్నా చేయడం లేదని, చూస్తుండగానే 2021 కూడా వచ్చేసిందని అన్నారు. "మళ్లీ ఎన్నికలు వచ్చేస్తాయి, అప్పుడు కూడా మాతృభాషపై హామీలు ఇస్తే.. నమ్మాలా? నమ్మకూడదా?" అని అంటూనే.. రాజకీయాల వైపు వెళ్లకుండా ప్రస్తుతానికి దాన్ని వదిలిపెడదామంటూ

మిగతా 2వ పేజీలో..

# మహిళా శక్తికి ప్రతీక 'అక్షరయాన్'

తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ 'అక్షరయాన్' సంస్థ మహిళాశక్తికి ప్రతీకగా నిలిచింది. అయినంపూడి శ్రీలక్ష్మి 2018లో ప్రారంభించిన ఈ గ్రూప్ అచిరకాలంలోనే ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రచయిత్రులు, కవయిత్రుల వేదికగా మన్ననలు అందుకుంది. ఐదువేల మంది సభ్యుల తో పటిష్ఠంగా ఉన్న 'అక్షరయాన్' కవయిత్రులను, రచయిత్రులను మాత్రమే కాదు.. బాల, బాలికలను సైతం రచనావ్యాసంగం వైపు ప్రోత్సహిస్తూ తెలుగు భాషకు సేవచేస్తోంది. అంతేకాదు సమాజ సేవలో భాగస్వామి అవుతూ అందరి ఆదరాభిమానాలను చూరగొంటోంది. అక్షరయాన్ 2022, 2023 సంవత్సరాలకు పురస్కార ప్రదానోత్సవాన్ని ఆదివారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఎన్.టి.ఆర్. కళా మందిరం వేదికపై నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా మేళతాళాలతో



పురస్కారాల గ్రహీతలతో 'అక్షరయాన్' వ్యవస్థాపకురాలు అయినంపూడి శ్రీలక్ష్మి, సభ్యులు



ప్రసంగిస్తున్న డా.మామిడి హరికృష్ణ. వేదికపై బోయ హైమావతి, సురభి వాణీదేవి, టి. కిషన్‌రావు, ఎస్.కె.జయచంద్ర, దీపికారెడ్డి, అయినంపూడి శ్రీలక్ష్మి



**పురస్కారాలు- గ్రహీతల వివరాలు :**

తరిగొండ వెంగమాంబ పురస్కారం పురస్కార ప్రదాత చిల్ల పార్థసారథి తల్లి ...
అందించినవారు అయినంపూడి శ్యాం సుందర్, అయినంపూడి సరోజిని.
పురస్కార గ్రహీతలు 1. డా. ముక్తేవి భారతి (2022), 2.అప్పంగి వేంకట శేష లక్ష్మి ...
బండారు అచ్చమాంబ పురస్కారం పురస్కార ప్రదాత బైస కళావతి పేరుమీద బైస ...
పురస్కార గ్రహీతలు : 1 వి.ప్రతిమ (2022), 2. డా. తాళ్లపల్లి యాకమ్మ (2023)
కుప్పాంబిక పురస్కారం పురస్కార ప్రదాత పొన్నం మల్లమ్మ పేరు మీద పొన్నం రవి...
పురస్కార గ్రహీతలు: 1 [illegible] (2022), 2. [illegible]
రంగాజమ్మ పురస్కారం పురస్కార ప్రదాత అయినంపూడి సరోజిని పేరు మీదుగా ...
చేశారు. పురస్కార గ్రహీతలు : 1 డా.[illegible] విజయలక్ష్మి (2022), 2. డా.[illegible]
యువ రచయిత్రి పురస్కారం పురస్కార ప్రదాత : మామిడి స్వరాజ్యం పేరు మీద ...
దేవదాస్ అందజేశారు.
పురస్కార గ్రహీతలు : 1 రేణుక అయోల (2022), 2. రావూరి శ్రీ వందన (2023
అక్షరయాన్ బాలికా పురస్కారం పురస్కార ప్రదాత : బతుకమ్మ ఫౌండేషన్ ద్వారా
పురస్కార గ్రహీతలు : 1 వైష్ణవి [illegible] (నిజామాబాద్) (2022), 2.అంజనా ...
అక్షరయాన్ బాలల పురస్కారం ప్రదానం పురస్కారప్రదాత: శ్రీ ఫౌండేషన్ ద్వారా
పురస్కార గ్రహీతలు : 1 కేవంశ్ గౌడ్ (సిద్దిపేట) (2022), 2. లక్ష్మీ గణేశ్ (వర్ధం...
అక్షరయాన్ బాలల పురస్కారం పురస్కార ప్రదాత : అక్షరయాన్.
పురస్కార గ్రహీత : వి. సాయిదీపన (శ్రీరాంపురం) (2023)
తెలుగు భాషపై అక్షరయాన్ నిర్వహించిన కవితల పోటీ బహుమతుల ప్రదానం. ...
వేంకట శేష లక్ష్మి ప్రథమ బహుమతి - తక్కళ్లపల్లి స్వాతి (హనుమకొండ ) రూ. ...
శ్రీకాంత్ బోడిగాం (ఆదిలాబాద్ ) 1501, తృతీయ బహుమతి - వాడపల్లి రాధ ( ...
విరజానంద వైదిక విద్యాలయానికి అక్షరయాన్ విరాళంగా రూ. ...

తెలుగు భాష ను ప్రేమిద్దాం.. బ్రతికిద్దాం!

# తెలుగు లోకం

చారిత్రక సాహితీ సాంస్కృతిక తెలుగు దినపత్రిక

తెలుగువారి చారిత్రక, సాహితీ, సాంస్కృతిక వైభవ పతాకగా మీ ముందుకు అను నిత్యం వచ్చే తెలుగులోకంను మరింతమంది పాఠకులకు పరిచయం చేయ ప్రార్థన.

మాధవపట్నం | సంపుటి: 3 | సంచిక: 15 | సంపాదకుడు: బి.వి.వి.ఎస్.ఎస్. కామేశ్వరరావు, సెల్ 90102 21299 | పేజీలు 3 | 25-9-2023 మంగళవారం

kameswararaobulusu11@gmail.com

## త్రివిక్రమ పరాక్రముడు వామనుడు

[illegible]



హరి భక్తుడైన ప్రహ్లాదుని మనుమడే బలిచక్రవర్తి. మహారాతల్లో ఒకడిగా కీర్తి గడించిన మహావీరుడు. అయితే అతనిని శ్రీమహావిష్ణువు పాతాళానికి అణగదొక్కి ఆ పాతాళానికి రాజును [illegible]

ఏం కావాలో కోరుకోవడం కూడా తెలియడంలేదు. మణులు,మాణిక్యాలు సమర్పిస్తుండగా ఆశించవనీ, చూడనీ కూడా ఇవ్వగలను- సరిగ్గా అడుగు' అన్నాడు బలిచక్రవర్తి. [illegible]

## 'తెలుగులోకం'కు 'అక్షరయాన్' అభినందన సత్కారం



'తెలుగు లోకం' పత్రిక మహిళా మణులకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అభినందిస్తూ అక్షరయాన్ (తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్) వారు సంపాదకుడు బి.వి.వి.ఎస్.ఎస్. కామేశ్వరరావును శనివారం ఆత్మీయంగా సన్మానించారు. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆవరణలోని ఎన్.టి.ఆర్. కళా ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. వేదికపై సంపాదకుడు కామేశ్వరరావుకు పూల కుండీని అందజేస్తున్న అక్షరయాన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు అయినంపూడి శ్రీలక్ష్మి. చిత్రంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి తంగెడ కిషన్‌రావు, మాజీ డీజీపీ ఎస్.కె.జయచంద్ర, బోయ హైమావతి, ముక్తేవి భారతి తదితరులు. (మరిన్ని విశేషాలు 3వపేజీలో)

## కథలు చదివి స్ఫూర్తి పొందాలి

### ఎమ్మెల్సీ సురభి వాణీదేవి



ఎమ్మెల్సీ సురభి వాణీదేవిని సత్కరిస్తున్న వక్తలు

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 23 : సాహిత్యంతోపాటు సామాజిక సేవలో అక్షరయాన్ భాగస్వామ్యం కావడం హర్షించదగిన విషయమని శాసన మండలి సభ్యురాలు సురభి వాణీదేవి అన్నారు. అక్షరయాన్ తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం అక్షరయాన్ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కథలను చదివి స్ఫూర్తి పొందాలని సూచించారు. నేటి తరంలో పుస్తక పఠనం పెరగాల్సిన అవసరం ఉందని తెలుగు వర్సిటీ వీసీ ఆచార్య టి.కిషన్‌రావు అన్నారు. ఈ సందర్భంగా తరిగొండ వెంగమాంబ పురస్కారాన్ని డాక్టర్ ముక్తేవిభారతి, అన్నంగి వేంకటశేషలక్ష్మి, బండారు అచ్చమాంబ పురస్కారాన్ని వి. ప్రతిమ, డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మ, కుప్పాంబిక పురస్కారాన్ని చుక్కాయపల్లి శ్రీదేవి, దేవ [illegible] రంగాజమ్మ పురస్కారాన్ని డాక్టర్ ఆలూరి విజయలక్ష్మి, డాక్టర్ వసుంధరా రెడ్డిలకు ప్రదానం చేశారు. యువ రచయిత్రి పురస్కారాన్ని రేణుక ఈదొల్ల, రాచూరి శ్రీచందనకు, బాలికా పురస్కారాన్ని వైష్ణవి తడపాకల్, అంజనా సాత్వికలకు, బాలుర పురస్కారాన్ని రేవంత్ గౌడ్, లక్ష్మీగణేశ్‌లకు, భాష అంశంపై నిర్వహించిన కవితల పోటీల విజేతలు తళ్ళపల్లి స్వాతి, స్వాతి శ్రీకాంత్, వాడపల్లి రాధలకు నగదు, శాలువాను ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మామిడి హరికృష్ణ, వుమెన్స్ వింగ్ డీఐజీ బి.సుమతి, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఎస్.కె.జయచంద్ర, సంగీత నాటక అకాడమీ చైర్మన్ దీపికారెడ్డి పాల్గొన్నారు.



అందెశ్రీ దంపతులను సన్మానిస్తున్న విద్యాసాగర్‌రావు. చిత్రంలో అయినంపూడి శ్రీలక్ష్మి, జొన్నలగడ్డ స్నేహజ

## మాతృభాష మనలో ఉత్తేజాన్ని పెంచుతుంది

### మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు

[illegible]






అందెశ్రీకి స్వర్ణ కంకణం తొడుగుతున్న విద్యాసాగర్‌రావు

## తెలంగాణ ఎవరి జాగీరూ కాదు : అందెశ్రీ

### ● తెలుగు భాష గొప్పది : విద్యాసాగర్‌రావు

**బేగంపేట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి):** తెలంగాణ ఎవరి జాగీరూ కాదని ప్రముఖ కవి అందెశ్రీ అన్నారు. బుధవారం బేగంపేట ప్లాజా హోటల్‌లో అక్షరయాన్ తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా అందెశ్రీని స్వర్ణ కంకణంతో సన్మానించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. మాతృభాష ఔన్నత్యాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఫిబ్రవరి 21న ప్రపంచమంతా మాతృభాషా సంబరాలు జరుపుకోవాలన్నారు. తెలుగు బాష గొప్పదన్నారు. విద్య, వైద్యం కోసం ప్రభుత్వాలు అధిక నిధులు ఖర్చు చేయాలని సూచించారు. తెలుగులో చక్కటి రచనలు చేసి అంతర్జాతీయ మాతృబాషా దినోత్సవానికి మంచి పేరు తీసుకురావాలని, ఈ కార్యక్రమాలను అక్షరయాన్ చేపట్టాలన్నారు. అందెశ్రీ మాట్లాడుతూ.. తన బాష తప్ప మరో బాష రాదన్నారు. తెలంగాణ అంటే పోరాటాల గడ్డ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీ దంపతులను, తెలుగు బాషకు సేవ చేసిన పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ, అక్షరయాన్ వ్యవస్థాపకురాలు అయినంపూడి శ్రీలక్ష్మి, వంశీరామరాజు, రచయిత సరోజ తదితరులు పాల్గొన్నారు.



## విదేశాల్లో మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహించాలి

అమీర్‌పేట్, ఫిబ్రవరి 21 : ఎల్లలు దాటిన తెలుగు భాష కీర్తికి మరింత ప్రాచుర్యం తెచ్చేందుకు నాలుగేండ్లుగా ఈ నేలపై జరుగుతున్న మాతృ బాషా దినోత్సవాన్ని వచ్చే ఏడాది విదేశాల్లో నిర్వహించేలా చూడాలని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సి.హెచ్ విద్యాసాగర్‌రావు సూచించారు. అక్షరయాన్.. తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని బేగంపేట్‌లోని హోటల్ ప్లాజాలో బుధవారం నిర్వహించారు. అక్షరయాన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు అయినంపూడి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు బాషకు అద్భుతమైన వ్యాకరణం ఉందని, మాతృ భాష నాయకత్వమే దేశాన్ని కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కవి అందెశ్రీకి పంప కవి బిరుదు ప్రదానం చేసి సత్కరించారు. దీంతో పాటు తెలుగు భాషాభివృద్ధికి పాటు పడుతున్న వంశీ రామరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి జొన్నలగడ్డ స్నేహజ, అక్షరయాన్ ఉపాధ్యక్షురాలు సమ్మెట విజయతో పాటు అక్షరయాన్ ప్రతినిధులు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రచయితలు, కవులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

## 'భరోసా' వారి ఆధ్వర్యంలో అక్షరయాన్ రచయిత్రుల సమావేశం










AISCCON
All India Senior Citizens' Confederation
ART CULTURE & SPORTS COMMITTEE
2019 - 2022
TELUGU WOMEN WRITERS FOUNDATION








2+2 A/C Executive Coach
అక్షరయాన్
ATA








మాతృభాషా ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి


విజయవంతంగా జరిగిన "అక్షరయాన్ పురస్కారాల" ప్రదానం


















INDIA
HUMANITY
• SINCE 2022 •
AKSHARAYAN
TWWF

INDIA
HUMANITY
• SINCE 2022 •
AKSHARAYAN
TWWF

AKSHARAYAN TWWF
ESTD 2022

AKSHARAYAN TWWF
ESTD 2022

सत्यमेव जयते

myGOV मेरी सरकार Pledge

# DEPARTMENT OF CHEMICALS & PETROCHEMICALS

*Certificate*

## Anti-Littering Pledge

This is to certify that

AKSHARAYAN TWWF

has taken Anti-littering Pledge and is committed to actively support the Swachh Bharat Abhiyan and keep India litter-free.

7743999336

**January, 20 2024**

*Ranjana Kale*

**Senior Economic Adviser**

Department of Chemicals & Petrochemicals, Shastri Bhawan, New Delh-110001Tel No.011-23070712, Fax no.011-23385263, Website: www.chemical.nic.in

## QUALITY COMPLIANCE CERTIFICATION INDIA LLP

### CERTIFICATE OF REGISTRATION

This is to certify that

## AKSHARAYAN TWWF

**FLAT - 1002, 10th FLOOR, A - BLOCK, ROYAL PAVILIAN, AMEERPET, HYDERABAD - 500016, TELANGANA, INDIA.**

The Quality Management System of above Organisation has been independently assessed by **QCCI** and found to be Compliant with the requirements of the standard detailed below.

## ISO 9001:2015

**(QUALITY MANAGEMENT SYSTEM)**

For the following scope of activities:

**PROVIDING SOCIAL AND WELFARE ACTIVITIES SERVICES.**

**Certificate Number: QCCI/24Q/AWF/3441**
Date of Issue of certificate: 27-01-2024
1st Surveillance Due: 26-01-2025
2nd Surveillance Due: 26-01-2026
Date of expiry of certificate: 26-01-2027

**Chief Authorized Head**

UGAC

**QUALITY COMPLIANCE CERTIFICATION INDIA LLP**
**C.A.B Address: Maryland Avenue, SW, Washington, D.C. 20202, U.S**
**This Certificate Remains The Property of QCCI LLP and Must Be Returned Whenever Demanded.**
**QCCI LLP is an Independent System, Product and Personal Assessment Body.**
**QCCI LLP is Accredited By United Global Accreditation Centre.**

---

mee seva — మీ సేవ

TSGGDG 20722768

**GOVERNMENT OF TELANGANA**
**REGISTRATION AND STAMPS DEPARTMENT**
**THE REGISTRAR OF SOCIETIES**
**HYDERABAD**

## Acknowledgement of Amendment of Society

The Registrar, HYDERABAD has honour to acknowledge the receipt of the following documents filed in pursuance of Section 8,21,10, of Societies Registration Act.2001 in respect of Society 'AKSHARAYAN TWWF', No. 402 of 2022

** Change of Place of Registered Society Inside the District.**
*Amendment of Memorandum and Byelaws.*

SEAL OF REGISTRAR OF SOCIETIES

[redacted]

**REGISTRAR OF SOCIETIES**
**HYDERABAD**

HYDERABAD
Date : 1/Mar/2023

To,
INAMPUDI SUDHA RANI
Flat No.103/ Telangana/ Somajiguda/ Khairtabad/ Hyderabad/ Telangana/ India/

MEE SEVA

---

mee seva — మీ సేవ

**GOVERNMENT OF TELANGANA** TSGGDF 96685773
**REGISTRATION AND STAMPS DEPARTMENT**
**THE REGISTRAR OF SOCIETIES**
**HYDERABAD**

## Certificate of Registration

**( No : 402 of 2022 )**

I hereby certify that 'AKSHARAYAN TWWF' , 12-5-35/A/9/ Flat No. 4, Ballad Estats, Lalaguda/ Taranaka/ Secunderabad/ Hyderabad/ Telangana/ India/ on this day registered under the Telangana Societies Registration Act., 2001

SEAL OF REGISTRAR OF SOCIETIES

[redacted]

**REGISTRAR OF SOCIETIES**
**HYDERABAD**

HYDERABAD
Date : 24/Nov/2022

MEE SEVA

---

1/16/24, 3:28 PM Print : Udyam Registration Certificate

Government of India
Ministry of Micro, Small and Medium Enterprises

## UDYAM REGISTRATION CERTIFICATE

**UDYAM REGISTRATION NUMBER**: **UDYAM-TS-02-0143116**

**NAME OF ENTERPRISE**: **M/S AKSHARAYAN TWWF**

**TYPE OF ENTERPRISE ***

| SNo. | Classification Year | Enterprise Type | Classification Date |
|---|---|---|---|
| 1 | 2023-24 | Micro | 16/01/2024 |

**MAJOR ACTIVITY**: **SERVICES**

**SOCIAL CATEGORY OF ENTREPRENEUR**: **GENERAL**

**NAME OF UNIT(S)**

| S.No. | Name of Unit(s) |
|---|---|
| 1 | AKSHARAYAN TWWF |

**OFFICAL ADDRESS OF ENTERPRISE**

| | | | |
|---|---|---|---|
| Flat/Door/Block No. | 12-5-35A/9/FLAT NO-4 | Name of Premises/ Building | AKSHARAYAN TWWF |
| Village/Town | BALLAD STATE LALAGUDA | Block | TARANAKA |
| Road/Street/Lane | SECUNDERABAD | City | HYDERABAD |
| State | TELANGANA | District | HYDERABAD , Pin 500004 |
| Mobile | 9989928562 | Email: | HELLO@AKSHARAYAN.ORG |

**DATE OF INCORPORATION / REGISTRATION OF ENTERPRISE**: **24/11/2022**

**DATE OF COMMENCEMENT OF PRODUCTION/BUSINESS**

**NATIONAL INDUSTRY CLASSIFICATION CODE(S)**

| SNo. | NIC 2 Digit | NIC 4 Digit | NIC 5 Digit | Activity |
|---|---|---|---|---|
| 1 | 88 - Social work activities without accommodation | 8810 - Social work activities without accommodation for the elderly and disabled | 88100 - Social work activities without accommodation for the elderly and disabled | Services |

**DATE OF UDYAM REGISTRATION**: **16/01/2024**

*** In case of graduation (upward/reverse) of status of an enterprise, the benefit of the Government Schemes will be availed as per the provisions of Notification No. S.O. 2119(E) dated 26.06.2020 issued by the M/o MSME.**

Disclaimer: This is computer generated statement, no signature required. Printed from https://udyamregistration.gov.in & Date of printing:- 16/01/2024

**For any assistance, you may contact:**

**1. District Industries Centre:** HYDERABAD ( TELANGANA )

**2. MSME-DFO:** HYDERABAD ( TELANGANA )

https://udyamregistration.gov.in/Udyam_User/Udyam_PrintApplication.aspx 1/1

# నర్సింహులపల్లి విద్యార్థికి పురస్కారం



లక్ష్మీగణేశ్

**ధర్మారం, న్యూస్‌టుడే:** ధర్మారం మండలం నర్సింహులపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి బొట్ల లక్ష్మీగణేశ్ తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటా ప్రదానం చేసే అక్షరయాన్ పురస్కారానికి ఎంపికయ్యాడు. ఈ విషయమై మంగళవారం పాఠశాలకు సమాచారం అందిందని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు రమేశ్‌నాయక్ తెలిపారు. బొట్లవనపర్తికి చెందిన లక్ష్మీగణేశ్ నర్సింహులపల్లి పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి సాహిత్యంపై అభిరుచి ఉన్న ఈ విద్యార్థి తెలుగు ఉపాధ్యాయుడు కందుకూరి భాస్కర్ ప్రోత్సాహంతో పిల్లల కథలు రాశాడు. లక్ష్మీగణేశ్ రాసిన కథలు వివిధ దిన, వార, పక్ష పత్రికల్లో ప్రచురితమయ్యాయి. చిన్నారుల కథలు రాసినందుకు లక్ష్మీగణేశ్‌ను పురస్కారానికి ఎంపిక చేశారు. తెలుగు ఉమెన్ రైటర్స్ ఆధ్వర్యంలో ఏటా బాల రచయితలు ఇద్దరికి అవార్డు అందిస్తున్నారు. 2023కి సంబంధించి లక్ష్మీగణేశ్‌ను ఎంపిక చేయగా ఈ నెల 23న హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో పురస్కారం అందించనున్నారు. ఈ సందర్భంగా అతడిని స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అభినందించారు.





నమస్తే తెలంగాణ

# కవిత్వం సామాజిక ఔషధం





11

నమస్తే తెలంగాణ
హైదరాబాద్
మంగళవారం 24 నవంబర్ 2020
www.ntnews.com

జిందగీ

అక్షరాలు నేర్పిన అమ్మ ఉంటే... ఆ ఇంట్లో విజ్ఞానపు వెలుగులు ప్రసరిస్తాయి.
ఆ అమ్మలంతా చేరి అక్షర యజ్ఞం చేస్తే.. సమాజం చైతన్యవంతం అవుతుంది.
ఇదే లక్ష్యంతో రూపుదిద్దుకున్నది.. అక్షరయాన్.
40 మంది సభ్యుల తెలుగు రచయిత్రుల సమూహం
ఏడాదిన్నర తిరిగేసరికి 500 కలాలతో పరిమళిస్తున్నది.
తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశ, విదేశాల్లోని తెలుగు రచయిత్రులకూ వేదికగా నిలుస్తున్నది.
అక్షరయాన్ అమ్మలంతా.. అందమైన సమాజ నిర్మాణానికి తమ రచనలతో
పునాదులు వేస్తున్నారు.

# అక్షరయాన్

## నవ సమాజం దిశగా..

# అక్షరయాన్ తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్

నిర్వహణలో

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సంబురం

### ఈ రోజు ఆవిష్కరింపబడుతున్న పుస్తకాలు



**అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకల్లో అక్షరయాన్ (TWWF) అందిస్తుంది**

**పంపకవి పురస్కార ప్రదానం పుస్తకావిష్కరణలు,**

**'అమృతోత్సవ' సంగీత విభావరి**

पृथ्वी विज्ञान मंत्रालय
**Ministry of Earth Sciences**
Government of India

myGOV मेरी सरकार

# Save and Restore Our Beloved Mother Earth Pledge

**This is to certify that**

AKSHARAYAN TWWF

**has taken "Save and Restore Our Beloved Mother Earth Pledge " on the occasion of Earth Day & committed himself/herself to put all sincere efforts to help conserve the environment by adopting good green practices in every sphere of life.**

9968976545

**January, 20 2024**




---

myGOV मेरी सरकार

Azadi Ka Amrit Mahotsav

**Ministry of Health and Family Welfare**
Government of India

# CERTIFICATE

## #TBMuktBharat Pledge

Acknowledged that

AKSHARAYAN TWWF

has solemnly pledged to make his / her / their village, district, state and country TB - Mukt

5393259456

**January, 20 2024**

**TB HAREGA DESH JEETEGA**

**Dr. Rajendra P. Joshi**
Deputy Director General - TB

---

**NATIONAL COMMISSION FOR WOMEN, INDIA**

*Certificate*

## Pledge for Women Rights

Certified that

**AKSHARAYAN TWWF**

has solemnly pledged to protect and promote the rights of all women, at all times. She / He will not, directly or indirectly, through her / his actions, words or deeds violate the rights of any woman.

7835899495

**January, 20 2024**

Dr. Satbir Bedi
**Member Secretary**

National Commission for Women, Plot No. 21, Jasola Institutional Area, New Delhi – 110025
Website – www.ncw.nic.in






# రైతునేస్తం ఫౌండేషన్
# RYTHU NESTHAM FOUNDATION
**(FARMERS TRAINING CENTRE)**

# 6-2-959, D.B.H.P. Sabha Complex, Khairatabad, Hyderabad, Telangana - 500 004, Ph: 040 - 23395979, 9490 55 99 99
D.No. 8-198, Near Pulladigunta Village, Kornepadu Post, Vatticherukuru Mandal, Guntur Dist, A.P. - 522 017, Ph: 0863-2286255
Website: www.rythunestham.in • E-mail: rythunesthamfoundation@gmail.com • YouTube: Rythunestham Venkateswara Rao


To
**Smt. Inampudi Sreelakshmi** garu
**Aksharayaan twwf**
Flat # 1002, Royal Pavilian
Ameerpet - 500 016
Hyderabad, Telangana
Ph: 9989928562

## అభినందన సందేశం

మీరు నెలకొల్పిన 'అక్షరయాన్'లో **1500** పైగా రచయిత్రులంతా ఐక్యంగా ఉండి సమాజ అభివృద్ధికి పాటుపడుతుండటం అభినందనీయం. భారతదేశంలో మీ అంత పెద్ద **Writers Forum** లేదు. **She** టీం, సీడ్ డెవలప్‌మెంట్, ఎయిడ్స్ కంట్రోల్, కల్చరల్ డిపార్ట్‌మెంట్, వివిధ స్వచ్ఛంద సంస్థలతో కలిసి మీరు ఆరోగ్యకరమైన ఆలోచనలని మీ కలం ద్వారా రాయటమే కాకుండా అందరి మెదళ్ళలో నాటుతున్నారు. అమ్మలూ, అమ్మమ్మల సంస్థగా మీరు ప్రజల కోసం చేస్తున్న ప్రతి కార్యక్రమం వెలకట్టలేనిది.

రచయిత్రులు సంఘటితంగా ఉంటే ఎలాంటి ఉన్నతమైన కార్యక్రమాలు చేయవచ్చో నిరూపించిన మీ 'అక్షరయాన్'ని అభినందిస్తున్నాము.

ధన్యవాదాలతో...

**(యడ్లపల్లి వేంకటేశ్వరరావు)**
'పద్మశ్రీ' పురస్కార గ్రహీత
చైర్మన్ - 'రైతునేస్తం ఫౌండేషన్'
ఫోన్: **9490559999**

తేది: 04-10-2024
హైదరాబాద్



ఓమ్ సాయిరామ్

# ఆచార్య కూరెళ్ళ ఫౌండేషన్

రి.నెం. 760/2014

**సాయి సాహితీ కుటీరం : వెల్లంకి**

మం. రామన్నపేట, జిల్లా యాదాద్రి భువనగిరి-508 113, తెలంగాణ.

వ్యవస్థాపకులు : డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య    సెల్ : 9949539765

తేది : 04.10.2024.

గౌరవ నీయులు అక్షరయాన్ సంస్థ నిర్వాహకులకు

అభి నందనలు, అభి వందనములు

"మహిళల భద్రత, ఎయిడ్స్ నివారణ, సంస్కృతి పరిరక్షణ మొదలగు వివిధ వేదికల సమ్మేళనంతో ఉన్నతమైన, ఉత్తమమైన విలువల ఆధారంగా 1500 మంది రచయిత్రులతో ఆవిర్భవించిన అరుదైన సంస్థ అక్షరయాన్". అక్షరయాన్ ఆలోచనలు తెలంగాణా వరకే పరిమితం కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రచారంలో ఉండడం ఆశ్చర్యం, ఆనందం. అక్షరయాన్ చిత్తశుద్ధి అమోఘం. అక్షరయాన్ ఆచరణ శక్తి అద్భుతం. అక్షరయాన్ తపన అనిర్వచనీయం. అక్షరయాన్ అంటేనే జాతీయం. అంతర్జాతీయ పరంగా ఆదర్శం. సమాజ పరంగా అక్షరయాన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయం

అక్షర యాన్ లోని అందరకు నా హృదయ పూర్వక ఆశీరభినందనలు.

శుభాకాంక్షలతో

[signature]

(డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య)

'పద్మశ్రీ' అవార్డు గ్రహీత

వెల్లంకి.

# అక్షరయాన్-పయనం

**"ఆడది అంటే అబల కాదు, ఆడించే బొమ్మ కాదు. ఆది శక్తి ఆడది... అజేయ శక్తి ఆడది".** అని నిరంతరం తలపోసే సంస్థ అక్షరయాన్. ఊయల ఊపే హస్తాలే ప్రపంచ పాలనా పగ్గాలు చేపడితే అదెంత మాతృభావనతో ఉంటుందో మనకి కొన్ని దేశాలు నిరూపిస్తూనే ఉన్నాయి. జనాభాలో సగభాగమైనా ఇంకా మహిళలు ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూడబడుతున్నారు. ఈ వివక్షను ఎదిరిస్తూ తెలుగు సాహితీ పరిపుష్టిలో తమ భాగస్వామ్యాన్ని పెంచుకుంటూ మాతృదేశాన్ని, మాతృభాషను, మాతృమూర్తిని గౌరవించుకోవాలనే సంస్కారాన్ని ముందుతరాలకు నేర్పిస్తూ, ఉవ్వెతున్న ఎగిసే చైతన్యంతో అక్షరయాన్ తెలుగు ఉమెన్ రైటర్స్ ఫోరం సంఘటిత శక్తితో ఏకీకృతమైంది.

**2019**

చదువుకున్న వారిగా, హృదయమున్న వారిగా చదివిన చదువును సార్థకం చేసుకుంటూ మహిళలపై జరిగే అత్యాచారాలని, అన్యాయాలను చూస్తూ చలించిన మనస్సులతో ఒక్కటిగా చేరి అక్షరమే ఆయుధంగా నిలబడాలనుకుంది. రేపటి తరాన్ని ఆరోగ్యకర ఆలోచనలతో నిలబెట్టాలనుకుంది. సమాజంలో మార్పును తీసుకురావాలని కాంక్షిస్తూ, కలాలన్నీ ఒక్కచోట చేరి సంఘటితంగా నిలబడాలన్న సంకల్పానికి ప్రతిరూపంగా ఆవిష్కృతమైందే అక్షరయాన్.

అక్షరయాన్ ప్రస్థానం ఒక్కమాటలో చెప్పేది కాదు.

తొలి సమావేశం అక్షరయాన్-5 పేరుతో 40 మంది రచయిత్రులతో మొయినాబాద్‌లో 2019 జూలై 14 తేదీన ప్రారంభమైంది. ఆనాటి కార్యక్రమం మహిళా కవయిత్రులతో ఒకరోజు సమయం కేటాయించుకుని చర్చలు జరుపుకోవాలన్న సంకల్పంతో రవీంద్రభారతి నుంచి మొదలుపెట్టి చిలుకూరు బాలాజి దేవాలయం మీదుగా సమాజ సంస్కరణల కోసం కవయిత్రుల గమనం ఉండాలన్న ఆశీర్వచనంతో ముందుకు సాగింది.

1. మొయినాబాద్ రిసార్టులో తొలి సమావేశం శ్రీ నాళేశ్వరం శంకరం గారి ప్రసంగంతో ప్రారంభమై రచనలు చేసే వారు తాము చేసే రచనలపట్ల ఎటువంటి శ్రద్ధ చూపించాలో..వస్తువు, శిల్పనిర్మాణాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ఇచ్చిన వివరణాత్మక ప్రసంగం రచయిత్రులకు ఎంతగానో తోడ్పడింది. తరువాత ఆకాశవాణి కార్యక్రమ నిర్వహణాధికారి శ్రీ. సి. యస్

.రాంబాబు మాట్లాడుతూ రేడియోలో కథలు, కవితలు రాసేటప్పుడు పాటించవలసిన మెళకువలను తెలియచేసారు. రచయిత్రులంతా ముఖాముఖి కలుసుకుని పరిచయాలు చేసుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకున్నారు..అనంతరం యోగ ఆవశ్యకత గురించి చర్చ జరిగింది. యోగ శిక్షకురాలు సంగీతతో పాటు గుత్తా జ్యోత్స్న గారు కూడా ఆసనాలు చేసి చూపించి రచయిత్రులకు వాటి మెళకువలను తెలియపరిచారు. వివిధ సమస్యలను గురించి జరిగిన చర్చలో పసిపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలపై వెంటనే ఒక కార్యక్రమం చేపట్టాలనే నిర్ణయానికి శ్రీకారం తొలి సమావేశంలో తీసుకోబడింది.

2. అక్షరయాన్ చేపట్టిన రెండవ కార్యక్రమం రేడియోలో కవిసమ్మేళనం. అనుకున్న దానిని చిత్తశుద్ధితో ఆచరిస్తూ 20 మంది కవయిత్రులతో "పసిమొగ్గలు" పేరుతో ఆకాశవాణిలో ప్రత్యక్షప్రసారంగా కవిసమ్మేళనం అయినంపూడి శ్రీలక్ష్మి, మోహిత కౌండిన్యల వ్యాఖ్యానంతో, సి.ఎస్. రాంబాబు గార్ల నిర్వహణలో సాగింది. శ్రీమతి శైలజాసుమన్, శ్రీమతి మమత రఘువీర్, శ్రీ కోట్ల వెంకటేశ్వరరెడ్డి, రావుల దీప్తి తదితర ప్రముఖుల సమక్షంలో కవిసమ్మేళన నిర్వహణ మనోరంజకంగా కొనసాగింది. ఈ కార్యక్రమం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసిన మమతా రఘువీర్ గారు మహిళ రచయిత్రుకు ఒక చక్కని అవకాశం కలిగించారు.

3. అక్షరయాన్ మూడవ కార్యక్రమంగా రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో 8-8-2019న ఫేస్ టు ఫేస్ విత్ సెల్ఫీ ఆఫ్ సక్సెస్ శ్రీ బుర్రా వెంకటేశం పుస్తక విజయంలో పాలుపంచుకోవడం. వ్యక్తిత్వ వికాసం గురించిన ఈ కార్యక్రమంలో సంగీత నాటక అకాడమి ఛైర్మన్ శ్రీ బాద్మి శివకుమార్, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకులు శ్రీ మామిడి హరికృష్ణ గారు, ఆకాశవాణి డైరెక్టర్ శ్రీ ఉదయశంకర్ గార్లు విచ్చేసిన సభలో తెలంగాణ రాష్ట్ర టివి, చలనచిత్ర, నాటకరంగ సంస్థల మానేజింగ్ డైరెక్టర్ శ్రీ బుర్రావెంకటేశం అత్యధికంగా అమెజాన్‌లో అమ్ముడుపోయిన తన సెల్ఫీ ఆఫ్ సక్సెస్ పుస్తకం గురించి చేసిన ప్రసంగం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

4. అదేరోజు మధ్యాహ్నం అక్షరయాన్ రచయిత్రులు తమలో ఒకరైన ప్రముఖ కథా రచయిత్రి కె.బి.లక్ష్మి హఠాత్తుగ మరణించినందున వారి పిల్లల సమక్షంలో ఒక సంతాప సభను నిర్వహించింది. రచయిత్రులందరూ తమ అనుభవాలను పంచుకోవడం ఆమెకు నివాళిగడించడం జరిగింది. ఈ సభలో కెబి లక్ష్మి పిల్లలను ఆహ్వానించడంతో వారిరువురి స్పందన అందరికీ కంటతడి

పెట్టించింది. ఆ కార్యక్రమాన్ని కె.బి. లక్ష్మికి నివాళిగా యూట్యూబ్‌లో పొందుపరచడం జరిగింది.

5. అక్షరయాన్ చేపట్టిన కార్యక్రమాలలో మహత్తరమైన కార్యక్రమం 17-10-2019న హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మహిళా భద్రత విభాగ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగింది. భరోసా వారి ఆధ్వర్యంలో అక్షరయాన్ రచయిత్రుల సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమాన్ని తరుణి వ్యవస్థాపకులు డా. మమతా రఘువీర్ ఏర్పాటు చేసారు. అక్షరయాన్ వ్యవస్థాపకులు అయినంపూడి శ్రీలక్ష్మి గారి ప్రారంభోపన్యాసం, అనంతరం మమతా రఘువీర్ గారు భరోసా అందిస్తున్న సేవలు, సాధించిన విజయాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరిస్తూ సంబంధిత వీడియోలను ప్రదర్శించారు. భరోసా కేంద్రం నిర్వహణ,పనితీరు, రేప్ కు గురైన వారిని ఇతరత్రా హింసలు ఎదుర్కున్న వారిని ఎలా రిసీవ్ చేసుకుంటారు, వారికి ఎలా ధైర్యం చెప్తారు. వారిని భరోసా కేంద్రంలో మామూలుగ ఎటువంటి భయం లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తారో ఏయే జాగ్రత్తలు తీసుకుంటారో కళ్ళకు కట్టినట్లు వివరించారు.

తరువాత పోలీసు అదనపు కమీషనర్ శ్రీమతి స్వాతి లక్రా గారు అద్భుతమైన ప్రసంగంతో "పోలీసు వ్యవస్థ" భరోసా ద్వారా, షీ టీమ్స్ ద్వారా చేస్తున్న సేవను పనితీరును వివరించారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను రచనలద్వారా అందించి మహిళలు ఆ సమస్యలను ఎదుర్కునే దిశలో పయనించేలా చేయవలసిన బాధ్యత రచయిత్రులదే అన్నారు.

అనంతరం ఎసిపి ధారా కవిత గారు షీ టీమ్స్ చేస్తున్న విధివిధానాలను కూలంకషంగా చర్చించారు. స్వయంగా ధారాకవితగారు తాను కూడా సాహితీకారిణినే అన్న విషయం చెప్పారు. ఈ కార్యక్రమంలో డిజిపి రమణ గారు. అడ్వకేట్ స్పందన రమణిగారు, ఫాస్ట్ ట్రాక్ ట్రయల్ స్పెషల్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాపరెడ్డిగారు పాల్గొన్నారు. రచయిత్రులు కొందరు "బ్రేక్ ద సైలెంట్" అంటూ షీటీమ్‌ను తాము ఎలా ఉపయోగించుకున్నది స్వీయ అనుభవాలను పంచుకున్నారు.

బాధితులు కొందరు వారు ఎదుర్కొన్న అరాచకాన్ని, వారికి భరోసా అందించిన చేయూతని వివరించారు. అందరి కథనాలు కన్నీరు పెట్టించాయి కొన్ని వింటూంటే గుండె పట్టేసింది. రాత్రి నిద్ర కరువయింది. గంట సేపు వింటేనే పరిస్థితి ఇలా ఉంటే బాధితులు అనుభవిస్తున్న హింస ఎంత వేదనాభరితమో

అనిపించింది. బాధితులకు సహాయాన్నందించడానికి అక్షరయాన్ ప్రకటించగానే విరాళంగా ఇవ్వడానికి ముందుకొచ్చిన కవయిత్రుల మానవీయత ప్రశంసనీయం. సీట్లనుండి కదలకుండా కూర్చున్నచోటికే కవయిత్రులకు భోజనం అందించి కార్యక్రమానికి అంతరాయం కలగకుండా సమాచారం అందించిన పోలీస్ వారి క్రమశిక్షణ, విలువైన సమయాన్ని వినియోగించుకున్న తీరు అభినందనీయంగా కనిపించింది. ఈ కార్యక్రమం ఆద్యంతం విజ్ఞానదాయకంగా, విషయ పరిజ్ఞానాన్ని షీటీమ్స్, భరోసా ల ద్వారా అందించి రచయిత్రుల బాధ్యతను మరింతగా పెంచింది. ఇంత మంచి కార్యక్రమానికి ఒక అవకాశం కలిగించి కార్యాచరణకు పూనుకున్న మమతా రఘువీర్, కార్యదర్శి మోహితా కౌండిన్య గార్లకు రచయిత్రులు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

6. భరోసా నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమం అందరినీ కదిలించి రచయిత్రులను కలం పట్టి అత్యాచార, గృహహింస బాధిత స్త్రీల సమస్యలను కథల రూపంలో వెలికి తీసే పనికి పురమాయించింది. షీ టీమ్స్ పని తీరును ప్రశంసించిన రచయిత్రులకు షీటీమ్స్ మీద కవితలు రాయమనే అవకాశం డిజిపి స్వాతి లక్రా గారు రచయిత్రులకు కలిగించారు. మూడు ఉత్తమ కవితలకు షీ టీమ్స్ వార్షికోత్సవంలో బహుమతులిచ్చి ఉత్తమ కవితను వార్షికోత్సవంలో చదివే అవకాశం కలిగస్తామని, రాసిన కవితలను పుస్తకంగా వెలువరిస్తామని షీ టీమ్స్ ప్రకటించింది. దూసుకుపోయిన అక్షరయాన్ కవితలను అందించింది. ఉత్తమ కవితగా అయినంపూడి శ్రీలక్ష్మి కవిత హితైషి ఎంపికయి 25-10-2019 న షీ టీమ్స్ వార్షికోత్సవంలో చదవగా పలువురి ప్రశంసలకు నోచుకుంది.

7. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న బతుకమ్మ, బోనాల సంబురాలను ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఎప్పటికప్పుడు తమ రచనల ద్వారా తెలంగాణ సంస్కృతిని పరిఢవిల్ల చేస్తూనే ఉన్నారు అక్షరయాన్ రచయిత్రుల బృందం. అది గమనించి అక్షరాయాన్‌కి ఎప్పుడూ తమ సహకారాన్ని అందిస్తూ వచ్చిన కల్వకుంట్ల కవిత గారు జాగృతి పరంగా బతుకమ్మ కవితాంశంగా కవితా సంకలనం బాధ్యతల్ని అక్షరయాన్‌కి అందజేశారు. అనుకున్నదే తడవుగా, నెల రోజుల లోపల "పూల సింగిడి" కవితా సంకలనం ఆవిష్కరణకు సిద్ధమైంది.

సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేసే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 30-10-2019 నాడు పెద్దయెత్తున బతుకమ్మ ఆటపాటలతో కవిసమ్మేళనాలతో సంబురాలు రవీంద్రభారతి మూడు వేదికల మీద ఏకకాలంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి డిప్యూటి డైరెక్టర్ జనరల్ శైలజా సుమన్

ముఖ్యఅతిథిగా విచ్చేసి పూలసింగిడి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అయినంపూడి శ్రీలక్ష్మి, జ్వలిత, అరుణ నారదభట్ల, సరోజ వింజామరల సంపాదకత్వంలో 316 మంది కవయిత్రులచే రచించబడిన కవితాసంపుటిని మెచ్చుకుంటూ ఇంతమంది కవయిత్రులు ఏకాంశంతో కవిసమ్మేళనంలో బతుకమ్మను కీర్తించడం బతుకమ్మకి ఇస్తున్న గౌరవమని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వహింపచేశారు కల్వకుంట్ల కవిత గారి ఆదేశానుసారంగా నవీనాచారి గారి బృందం.

8. అదే రోజు సాయంత్రం అక్షరయాన్ కవయిత్రులు మరోచరిత్ర సృష్టించారు. రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్ గారితో బతుకమ్మ సంబురాలలో పాల్గొని పుస్తకాలన్ని పేర్చి పుస్తక బతుకమ్మను పూలబతుకమ్మతో జత చేర్చి గవర్నర్ గారితో కలిసి తొలిసారిగా రచయిత్రులు బతుకమ్మను రాజ్‌భవన్‌లో ఆడారు. డా. వాణి దేవులపల్లి ఈ కార్యక్రమానికి ఆంగ్ల వ్యాఖ్యాత్రిగా మారి చక్కగా సయన్వయం చేశారు. స్వతహాగా రచయిత్రి అయిన గవర్నర్ గారితో అక్షరయాన్ రచయిత్రులందరూ విందులో పాల్గొన్నారు. గవర్నర్ శ్రీమతి డా. తమిళసై సౌందరరాజన్ గారు బతుకమ్మ ఆటలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని రచయిత్రులు మంచి రచనలు సమాజానికి అందించాలని తమ సందేశాన్నిచ్చారు.

9. అక్షరయాన్ విజయవంతంగా నిర్వహించిన కార్యక్రమం "విత్తన సదస్సు". డిసెంబరు 21వ తేది రెడ్‌హిల్స్‌లోని ఫాప్సీభవన్‌లో దాదాపు 312 మంది రచయిత్రులతో కని విని ఎరుగని రీతిలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ రచయిత్రులకు చక్కని అవకాశం ఇచ్చి రచయిత్రులచేత మంచి రచనలు చేయించాలని పూనుకున్నది. అక్షరయాన్ సౌజన్యంతో వ్యవసాయ శాఖ వారు నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రివర్యులు శ్రీ నిరంజన్ రెడ్డి గారు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శ్రీ పార్థసారథి గారు, తెలంగాణ రాష్ట్రప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంచాలకులు శ్రీ మామిడి హరికృష్ణ గారు, తెలంగాణ విత్తన ఉత్పత్తి సంస్థ మానేజింగ్ డైరెక్టర్ శ్రీ కేశవులు గారు, మోటివేటర్ డా. శివప్రసాద్ గార్లు విచ్చేసారు. శ్రీమతి అయినంపూడి శ్రీలక్ష్మి కార్యక్రమ నిర్వహణను అత్యద్భుతంగా చేపట్టారు. సీనియర్ రచయిత్రులను స్పందింపజేస్తూ ఆద్యంతం రసవత్తరంగా కార్యక్రమాన్ని కొనసాగింపజేసారు.

తెలంగాణ విత్తన ఉత్పత్తి సంస్థ మానేజింగ్ డైరెక్టర్ శ్రీ కేశవులు గారు ప్రారంభోపన్యాసం చేస్తూ సదస్సు ప్రధాన ఉద్దేశ్యం వ్యవసాయ రంగంలో

విత్తనం యొక్క పాత్రను, ప్రాముఖ్యతను కథనం, కవితలు, పద్యాలు ద్వారా కొన్ని లక్షలమందికి చేరవేయడమన్నారు. మంత్రివర్యులు శ్రీ నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ 'యథా బీజం తథా ఫలం'.. కనుక తెలంగాణ రాష్ట్రం విత్తనం కోసం చేస్తున్న కృషిని వివరిస్తూ రచయిత్రులు తలచుకుంటే ఏదైనా చేయగలరని వ్యవసాయానికి సంబంధించిన మంచి రచనలకు తమ శాఖాపరమైన సహకారం ఉంటుందన్నారు. మంచి రచనలకు బహుమతులు ఇస్తామన్నారు. "సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా"గా రాష్ట్రం తయారవుతున్న తరుణంలో రైతులందరిలో విత్తనాభివృద్ధి ఆవశ్యకతను, అవగాహనను పెంచేలా అక్షర యజ్ఞం చేయాలని వక్తలందరూ రచయిత్రులను కోరారు. ప్రపంచంలోని మేలిమి విత్తనాలన్ని ఒకచోట చేరినట్లు రచయిత్రులు అక్షరయాన్‌గా కొలువు తీరారన్నారు.

మామిడి హరికృష్ణ గారు మాట్లాడుతూ అక్షరం, ఆత్మీయత, అనుబంధం కలిసిన సమూహంగా రచయిత్రులను అభివర్ణిస్తూ విత్తనం గురించి ఉత్తమ రచనలకు ఆహ్వానం పలికారు. పార్థసారథి గారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విత్తనం గురించి తెలియని ఎన్నో విషయాలను అందరికీ అర్థమయ్యేలా వివరిస్తూ మెదడు క్షేత్రం దానిలో ఆలోచనలనే అక్షరాలను వేయాలని అన్నారు. ప్రజెంటేషన్ అనంతరం అక గంటన్నరపాటు ఇంటరాక్షన్‌లో పార్థసారధి గారు పలువురి సందేహాలను నివృత్తి చేసారు. భాష, భావం, బాధ్యత తెలిసిన రచయిత్రులుగా ఈ సదస్సు ద్వారా రచయిత్రులు రచనలు అందించాలని కోరారు.

సదస్సును కదిలించేలా ప్రసంగించారు మోటివేటర్ ప్రొ. శివప్రసాద్ గారు.. విత్తనం ఒక అద్భుతం అంటూ విత్తనం గురించి కవితలు, విశేషాలతో విత్తనం ఒక దృక్పథం ..విత్తనం ఒక రక్షణ కవచం అంటూ అద్భుతంగా వివరణ ఇచ్చి అటువంటి అద్భుతమైన రచయిత్రులు మీరని, మీ నుంచి మంచి రచనలు రావాలన్నారు. రచయిత్రులకు 20 రోజుల సమయం ఇస్తూ అందరిని ఉచితరీతిన సత్కరించిన విత్తన సదస్సు అక్షరయాన్ చేపట్టిన మంచివిత్తనంగా అందరి మనసులలో పాతుకుపోయింది.

10. మరింత ఉత్సాహంగా ముందడుగు వేసిన రచయిత్రులు ఎన్ టి ఆర్ స్టేడియంలో ప్రతి యేడాదీ జరిగే పుస్తక ప్రదర్శనలో తమ పుస్తకాలను తీసుకువచ్చి ప్రదర్శనకు ఉంచారు. అక్షరయాన్ రచయిత్రులు 204 నెంబరు స్టాలులో తమ రచనలను పొందుపరిచి అక్షరయాన్ స్థానాన్ని ప్రత్యేకంగా నిలుపుకున్నారు. ఆర్థికంగా పుస్తక విక్రయాలు రచయిత్రులకు ఆనందాన్ని కలిగించడం కంటే, రచయిత్రుల కోసం ఒక స్టాల్‌ను పొందుపరచుకోవడం మహదానందాన్ని కలిగించింది.

11. వీరి ఉత్సాహానికి ఊపిరి పోస్తూ 26-12-2019 న నోముల సత్యనారాయణ వేదిక మీద నిర్భయ నుంచి దిశ దాక సాహితీప్రస్థానం పేరుతో జరిగిన సాహితి సమాలోచనలో కవిత్వం గురించి, కధ గురించి రకరకాల ప్రసంగాలు కొనసాగాయి. స్వచ్ఛంద సంస్థలు, షీ టీమ్స్ గురించి మమత రఘువీర్ గారు, ఉద్యమాలు గురించి శాంతి ప్రబోధ గారు, పుస్తకాలు గురించి రాజీవ గారు, స్త్రీ వాదం గురించి భండారు విజయ గారు ప్రసంగాలు చేసారు.

ఈ విధంగా మొదలు పెట్టిన నాటి నుంచి అక్షరయాన్ ప్రయాణం రకరకాల కార్యక్రమాలతో రచయిత్రులను కలుపుకుంటూ పలువురికి అవకాశాలు కలిగిస్తూ చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయపరంపరలుగా వెల్లువెత్తి ఎందరికో స్ఫూర్తిదాయకంగా కొనసాగిందనడంలో సందేహం లేదు. ఈ కార్యక్రమాల నిర్వహణలో ముఖ్య కార్యశీలి శ్రీమతి అయినంపూడి శ్రీలక్ష్మి కాగా అక్షరయాన్ కార్యదర్శిగా మోహిత కౌండిన్య తన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తుంది.

మొత్తంగా తెలంగాణ రాష్ట్రాన్ని పది జిల్లాలుగా విభజించుకుని ఆయా జిల్లాలకు విస్తరింపజేస్తూ వారిని కూడా భాగస్వామ్యులుగా చేయడం కోసం జిల్లా ప్రతినిధులను ఎంపిక చేయడం జరిగింది. అతి పెద్ద జిల్లాగా ఎక్కువ సభ్యులు గల హైదరాబాద్ జిల్లా కు డా.సమ్మెట విజయ, డా. గురజాడ శోభాపేరిందేవి, రంగారెడ్డి జిల్లాకు రమాదేవి కులకర్ణి, మెదక్ జిల్లాకు డా. దేవేంద్ర మారోజు, వరంగల్ జిల్లాకు డా. నెల్లుట్ల రమాదేవి, డా. వాణి దేవుల పల్లి, ఖమ్మం జ్వలిత దెంచనాల , కరీంనగర్ సుజాత నాంపల్లి, కొలిపాక శోభ , మహబూబ్ నగర్ కోట్ల వనజాత, ఆదిలాబాదు నాగజ్యోతి, నల్గొండ సంధ్య సంగెం రచయిత్రులు వెనువెంట స్పందిస్తూ సమాచారం ఆయా జిల్లాలవారికి చేరవేస్తూ కార్యక్రమాలన్ని సక్రమంగా జరగడంలో తమవంతు సహాయ సహకారాలందిస్తున్నారు.

మరొక గొప్ప విషయం అమ్మలమూ ..అమ్మమ్మలమూ ఐన మేము పిల్లల భవితను దృష్టిలో పెట్టుకుని మన మాతృభాష తెలుగు మృత భాష కాకూడదని పిల్లలమీద దృష్టి సారించి 7-11-20న అక్షరయాన్ బాల, బాలికల విభాగాన్ని స్వాతి లక్రా, ఐజి గారి చేతులమీదుగా ప్రారంభించాం. ఈ విభాగాన్ని ఘాలి లలిత సమర్ధవంతంగా నిర్వహిస్తూ పిల్లలలో సాహిత్య పిపాసను పెంచుతుంది. ఈ విభాగం ద్వారా బాలబాలికలకు దేశభక్తి గీతాలు, కవితలుపోటీలు నిర్వహించాము. కళావిభాగాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు డా. భండారు సుజాతా శేఖర్ గారు.

అదేవిధంగా సినారే దాశరథి గారి జయంతి సందర్భంగా పిల్లలకు పాటల పోటీలు లలిత గీతాలు పోటీలు వకృత్వపు పోటీలు నిర్వహించాము.

మానసిక వికాసానికి పిల్లలకు చొక్కాపు వెంకటరమణ గారి చేత, లావణ్య గారి బృందం చేత జూమ్ వేదికన కార్యక్రమాలు నిర్వహించాం.

బాలబాలికలు చేత సరళ శతకాలు రాయించడం జరిగింది.

గజల్స్‌లోశిక్షణనిప్పిస్తున్నాము.

నల్లహంస అనే గొలుసు నవల బాల బాలికలచే రాయించే ప్రయత్నంలో ఉన్నాం.

అక్షరయాన్ తరఫునుంచి 108 మందితో మాయలోకం అనే గొలుసు నవల రాయించింది.

యన్.హెచ్.ఆర్. క్రియేషన్స్ ద్వారా గొలుసు నవలను యుట్యూబ్‌లో అప్లోడ్ చేస్తున్నాం.. గొలుసుకట్టు నవల సంధాన కర్త సూత్రదారి కూడా విభాగపు అధినేత్రి ఘాలి లలిత గారే.

## 2020

12. ఇదే ఉత్సాహాన్ని ద్విగుణీకృతం చేసుకుంటూ 2020 లో భరోసా కథల సంకలనం 'నింగిని గెలిచిన నేల' ఆవిష్కరింప బడింది. షీ టీమ్స్ నుండి "హితైషి" కవితల సంకలనం తరువాత వచ్చిన పుస్తకం ఇది. అదే కార్యక్రమంలో అక్షరయాన్ బాలికా-బాలుర విభాగాన్ని శ్రీమతి స్వాతి లక్రా, ఐ.జీ., శ్రీమతి సుమతి, ఐ.పి.ఎస్. గార్లు ప్రారంభించారు.
13. కరోనా సమయంలో 'రిటర్న్ గిఫ్ట్ టు కరోనా' వీడియో కవితల్ని దాదాపు 800 వరకూ యూ ట్యూబ్ లో పొందు పరచడం జరిగింది.

## 2021

14. 2021 జనవరి 15 న - పెరుగుతున్న సాంకేతిక ప్రగతిని అందిపుచ్చుకుంటూ తమ రచనల్ని, కార్యక్రమాల్ని అందరికీ చేర్చాలనే సంకల్పంతో సుధాశేఖర్, మిల్వాకీ గారి ఆధ్వర్యములో ఒక వెబ్ సైట్ తయారైంది. సాయి వంశీ, అనన్య, మణినాథ్ నేతృత్వంలో ఈ వెబ్ సైట్ రూపొందింది. దానిలో అక్షరయాన్‌కి సంబంధించిన సమస్త సమాచారంతో పాటు 800 మందికి పైగా కవయిత్రులు తమ వివరాల్ని పొందుపర్చారు.
15. 2021 ఫిబ్రవరి 21న - అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా పర్యాటక శాఖ వారి హరిత హోటల్‌లో మహారాష్ట్ర పూర్వ గవర్నర్ శ్రీ చెన్నమనేని

విద్యాసాగర్ రావు గారి నేతృత్వంలో సంబరాలు ఘనంగా జరిగాయి. మాతృభాష సేవకు గానూ రాష్ట్ర సాంస్కృతిక సలహాదారు రమణాచారి ఐ.ఏ.ఎస్. (రి) గారికి విశిష్ట పురస్కారాన్ని అందించారు. వి.వి. లక్ష్మీ నారాయణ, ఐ.పీ.యస్. గారు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. మాతృభాషా పరిరక్షణలో విశిష్ట సేవలందించిన ఆరుగురిని సత్కరించగా, 14 పుస్తకాలు ఆవిష్కరింప బడ్డాయి.

16. జూన్ 24 న – వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి గారి కార్యాలయంలోనే అక్షరయాన్ నేతృత్వంలో కోట్ల వేంకటేశ్వర రెడ్డి గారి 'సరళ శతకాన్ని' ఆవిష్కరించారు. బుర్రా వెంకటేశం గారు, మామిడి హరికృష్ణ గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

17. జూలై 21–22 తేదీల్లో సాయంత్రం 6 గంటలకు జూమ్ వేదికగా దాశరథి సాహితీ సమాలోచన సభలు నిర్వహించాం. తెలంగాణ భాషా సాంస్కృతిక, హృదయ భారతితో కలిసి అక్షరయాన్ సంయుక్త సమర్పణలో జరిగిన ఈ సభల్లో దాశరథి సాహిత్యం మీద ఐదుగురు పత్ర సమర్పణ చేసారు.

    దాశరథి లలిత గీతాలు – డా. వడ్డేపల్లి కృష్ణ
    దాశరథి సినిమా పాటలు – రాజ చంద్రిక
    దాశరథి వ్యక్తిత్వం –డా. వి.వి. రామారావ్
    దాశరథి సాహిత్య జీవితం – డా. జయప్రకాష్
    'మహాబోధి' పుస్తకం – చివుకుల శ్రీలక్ష్మి ప్రసంగించారు

    ఈ కార్యక్రమానికి మామిడి హరికృష్ణ గారు ముఖ్య అతిథిగా విచ్చేసారు.

22వ తేదీన పిల్లలకి, పెద్దలకి, వృద్ధులకి – దాశరథి లలిత గీతాలు, దాశరథి సినిమా పాటలమీద పోటీలు నిర్వహించాం. ఈ కార్యక్రమానికి మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్ ముఖ్య అతిథిగా విచ్చేసారు.

తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆర్థిక సహకారంతో సాగిన ఈ కార్యక్రమంలో కొంత ఆర్థిక సహకారాన్ని ఇటీవలే రోడ్డు ప్రమాదంలో తీవ్ర అనారోగ్యం పాలైన తోటి రచయిత్రి విజయలక్ష్మి గారికి అందజేయాలని నిర్ణయించారు. తదనంతరం భాషా సాంస్కృతిక శాఖ వారు కార్యక్రమ నిర్వహణకు గాను అందించిన మొత్తం నుంచి రూ.35,000/- వరకు విజయలక్ష్మికి ఆర్థిక సహకారాన్ని అందచేసింది అక్షరయాన్.

18. జూలై 26వ తేదీ నుంచి ఆగస్టు 01వ తేదీ వరకూ డా. సినారె జయంతోత్సవ సాహితీ సప్తాహాన్ని జూమ్ వేదికగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, అక్షరయాన్, అక్షరకౌముది సంస్థల సంయుక్త నిర్వహణలో ఈ ఏడు రోజుల కార్యక్రమాలు జరిగాయి.

26-07-2021 : ముఖ్య అతిథి - శ్రీ బుర్రా వెంకటేశం, ఐ.ఏ.ఎస్.
గౌరవ అతిథి - శ్రీ జె. చెన్నయ్య
వక్తలు - ఆచార్య ఎస్.వి. రామారావ్, డా. వి.వి. రామారావ్

27-07-2021 : ముఖ్య అతిథి - శ్రీ ఎస్వీ. సత్యనారాయణ
గౌరవ అతిథి - శ్రీ డా. అయాచితం నటేశ్వర శర్మ
వక్తలు - డా. జయప్రకాష్, డా. కొండపల్లి నీహారిణి,
శ్రీమతి వి. శాంతి ప్రభోద

28-07-2021 : ముఖ్య అతిథి - శ్రీ తంగెడ కిషన్ రావ్
గౌరవ అతిథులు - శ్రీ నాళేశ్వరం శంకరం, సుధామ
వక్తలు - శ్రీమతి హైమవతి భీమన్న,
శ్రీమతి గురజాడ శోభా పేరిం

29-07-2021 : పిల్లల వక్తృత్వ పోటీలు, పెద్దల పాటల పోటీలు,
సినారె లలిత గీతాల పోటీలు, సినారె గజల్స్ పోటీలు నిర్వహించాం.

30-07-2021 : ముఖ్య అతిథి - డా. పత్తిపాక మోహన్
గౌరవ అతిథులు - శ్రీ చొక్కాపు వెంకటరమణ,
శ్రీమతి కన్నెగంటి అనసూయ
వక్తలు - డా. సిరి, డా. కందేపి రాణీప్రసాద్

31-07-2021 : ముఖ్య అతిథి - ఆచార్య ఎల్లూరి శివారెడ్డి
గౌరవ అతిథులు- శ్రీ కోట్ల వేంకటేశ్వరరెడ్డి, డా. ఎస్. రఘు
వక్తలు- శ్రీ చీకోలు సుందరయ్య, శ్రీ పొన్నం రవిచంద్ర,
శ్రీమతి వాణి దేవులపల్లి

01-08-2021: ముఖ్య అతిథి - శ్రీమతి సురభి వాణీదేవి, ఎం.ఎల్.సి.
అధ్యక్షులు - శ్రీ మామిడి హరికృష్ణ
గౌరవ అతిథులు - శ్రీ బి.ఎస్. రాములు, డా. వడ్డేపల్లి కృష్ణ

19. 05-08-2021 రోజున - శ్రీ బుర్రా వెంకటేశం, ఐ.ఏ.ఎస్., గారి మాతృమూర్తి కీ.శే. శ్రీమతి బుర్రా గౌరమ్మ కి నివాళిగా అక్షరయాన్ 6 పుస్తకాలు వెలువరించింది. జనగామ జిల్లా, ఓబుల్ కేశవాపూర్ గ్రామంలో రాష్ట్ర బి.సి. సంక్షేమ మరియు పౌరసఫరాల శాఖామాత్యులు గంగుల కమలాకర్ గారు ఈ పుస్తకాలను ఆవిష్కరించారు.

22. 18 - 28 డిసెంబర్, 2021. ఎన్టీఆర్ స్టేడియం (తెలంగాణ కళా భారతి) లో 34వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శనలో విశ్వాసాహితి ట్రస్ట్ అధ్వర్యంలో తెలుగు ప్రపంచ వేదికతో కలిసి అక్షరయాన్ స్టాల్‌ను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ పుస్తక ప్రదర్శనను దాదాపు 5 లక్షల మంది సందర్శించారు.

## 2022

23. 2022 ఫిబ్రవరి, 21న - అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా పర్యాటక శాఖ వారి హరిత హోటల్ లో వేడుకలు నిర్వహించబడ్డాయి. ముఖ్య అతిథిగా మహారాష్ట్ర పూర్వ గవర్నర్ శ్రీ చెన్నమనేని విద్యాసాగర్ రావు, విశిష్ట అతిథిగా శ్రీ వి.వి. లక్ష్మీ నారాయణ, ఐ.పీ.యస్., సభకు అధ్యక్షులుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ తంగెడ కిషన్‌రావు విచ్చేసారు. మాతృభాష సేవకు గానూ ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ కె. శ్రీనివాస్ గారికి మహాకవి పంపన పేరిట విశిష్ట పురస్కారాన్ని అందజేసారు. మాతృభాషా పరిరక్షణలో విశిష్ట సేవలందించిన పది మంది సాహిత్యకారుల్ని సత్కరించారు. 24 పుస్తకాలు ఆవిష్కరింపబడ్డాయి. మాతృభాషా దినోత్సవం రోజు ప్రతిఏటా పంపకవి పేరిట ఒక అవార్డును అందిస్తామని అక్షరయాన్ ప్రకటించింది. బతుకమ్మ సందర్భంగా కుప్పాంబిక పురస్కారాన్ని ఒక కవయిత్రికి, బండారు అచ్చమాంబ పురస్కారాన్ని ఒక రచయిత్రికి, రూ. 5,116/- నగదు పురస్కారంతో అందించాలని ప్రకటించింది అక్షరయాన్.

×××

విత్తనం చెప్పిన కథలు, కవితల పుస్తకం 'బీజ స్వరాలు' ఆవిష్కరణలకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. మహిళా రచయిత్రులు కలసికట్టుగా ఉండి సాధించే అద్భుతాలకు ప్రతీకలుగా నిలిచి అక్షరయాన్ అద్భుతయాన్‌గా మరెన్నో కార్యక్రమాలకు సమాయత్తమవుతుంది. విశ్వసాహితీతో కలిసి ఎన్నెన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది అక్షరయాన్.

"మాతృవందనం" కార్యక్రమం.

తెలుగు విశ్వవిద్యాలయం, భాషా సాంస్కృతిక శాఖ సంయక్త ఆధ్వర్యంలో మే 11వ తేదీన తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన షష్ఠి పూర్తి కలాలకు సత్కారం కార్యక్రమ స్ఫూర్తితో అక్షరయాన్ కూడా 70 నుంచి 90 ఏళ్ళ వరకు ఉన్న మహిళా సాహితీమూర్తుల సేవలకు గాను సత్కారాలు చేయాలని నిశ్చయించుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 13 జిల్లాలకు గాను ఒక్కో జిల్లాకు ఇద్దరేసి చొప్పున మొత్తం 26 మందిని ఆయా జిల్లాలే ఎంపిక చేసుకునే విధంగా కృషి చేసి, మిగతా నాలుగైదు రాష్ట్రాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న అక్షరయాన్ రచయిత్రుల నుంచి వయోజిత రచయిత్రులను తీసుకొని వారికి ఒక చీర, శాలువా, పూల దండతో సత్కరించింది. రచయిత్రుల మధ్య అక్కాచెల్లెల్ల వాతావరణం ఉండాలే తప్ప స్పర్ధలు ఉండకూడదంటూ ఈ కార్యక్రమం ద్వారా నిరూపించింది. ఈ కార్యక్రమానికి ఎక్కువగా రూ. 30,000 ఆర్థిక సహకారాన్ని శ్రీవల్లి గారు ఆత్మీయంగా అందించారు. తెలంగాణా చెల్లెల్లు, ఆంధ్రా అక్కయ్యలకు అందించిన "సారె"గా ఇది కొనియాడబడింది.

# షష్టిపూర్తి కలాలకు సత్కారం

అక్షరయాన్ "మాతృవందనం"పేరుతో వివిధ ప్రాంతాలలో 70సంవత్సరాలు పైబడిన ప్రముఖ సాహితీ మాతృమూర్తులను సత్కరించదలచినది. తెలుగు విశ్వవిద్యాలయం, భాషా సాంస్కృతిక శాఖ మే 11వ తేదీన జరిపిన మాతృవందనం స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అనుకున్నాం. దీనికి శ్రీవల్లి 30 వేల ఆర్థిక సహకారాన్ని అందించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం. రచయిత్రుల మధ్య స్పర్థలు లేకుండా, ప్రాంతీయ భేదాలు లేకుండా, అక్కా, చెల్లెళ్ల మాదిరి కలిసి ఉండాలనే కొత్త సాంప్రదాయానికి తెరలేపింది. వారి వారి ఇళ్ళకు వెళ్ళి ఆయా జిల్లాల అక్షరయాన్ రచయిత్రులు, పెద్దవారు తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ సత్కరించాల్సిందిగా దిశానిర్దేశం చేసింది. తెలంగాణ చెల్లెళ్లు ఆంధ్రా అక్కయ్యలకు జరిపిన చిరు సత్కారాలు ఇవి.

### జిల్లాల వివరాలు:

**శ్రీకాకుళం**

1. డా. పిలకా శాంతమ్మ, MA,M Ed,M Phil, Ph. D
   విశ్రాంత ఆంధ్ర భాషోపన్యాసకురాలు శ్రీకాకుళం
   సెల్ :9866128187, 7989335090
2. పోలవరపు ఉమాలక్ష్మి, శ్రీకాకుళం, ఫోన్: +91 99495 19177

**విజయనగరం:** డిప్యూటీ కలెక్టరు సవరమ్మ గారు, చివుకుల శ్రీలక్ష్మి గారు సత్కరిస్తారు

1. డాక్టర్ చాగంటి తులసి, విజయనగరం, ఫోన్ : 9963377672, 79956 91171
2. కె. తాయారమ్మ గారు, తెలుగు పండితురాలు;
   రామతీర్థం గ్రామం; నెల్లిమర్ల మండలం, ఫోను: 9959169984

**విశాఖపట్నం:** దేవులపల్లి పద్మజ గారు సత్కరిస్తారు.

1. ప్రొఫెసర్ మలయవాసిని, Retd Dept of Telugu, AU, Vizag
2. శ్రీమతి స్వరాజ్యం రమణమ్మ, Retd Teacher & Editor

**తూర్పుగోదావరి జిల్లా:** తూర్పు గోదావరి జిల్లా రచయిత్రులు, మీనాక్షి శ్రీనివాస్ గారు సత్కరిస్తారు.

1. సత్యవాణి కుంటు ముక్కుల, కాకినాడ, ఫోన్ : 8639660566
2. పసుమర్తి పద్మజ వాణి, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా, ఫోన్: 8247499024

**పశ్చిమగోదావరి:** వాణీ ప్రభాకరి గారు చేస్తారు.

1. యర్రమిల్లి విజయలక్ష్మి, తణుకు, ఫోన్ : 6304737947, 9492007836
2. కూచిభోట్ల వెంకటలక్ష్మి, పశ్చిమగోదావరి జిల్లా, తణుకు
   ఫోన్: 98494 81823

**కృష్ణ:** కృష్ణాజిల్లా రచయిత్రులు, గుడిపూడి రాధికా రాణి గారు సత్కరిస్తారు.

1. వారణాసి సూర్య కుమారి. మచిలీ పట్నం, ఫోన్:9849812443
2. సింహాద్రి వాణి, తెలుగు ఎం.ఎ,హింందీ ప్రవీణ్ ప్రచారక్, ఫోన్: 7569820872

**గుంటూరు:** తాటికోల పద్మావతి గారు సత్కరిస్తారు.

1. పోపూరి లలిత కుమారి, ఎం.ఏ.తెలుగు లిటరేచర్, ఫోన్:9849038926
2. పోగుల విజయశ్రీ, విశ్రాంత గ్రంథాలయ అధికారిణి, ఫోన్:9866960473

**ఒంగోలు:** ములుగు లక్ష్మీ మైథిలి గారు సత్కరిస్తారు

1. నేలకుర్తి స్వరూపారాణి, ఫోన్: 17702643343, ప్రకాశం జిల్లా

**నెల్లూరు:** గోవిందరాజుల సుభద్రాదేవిగారు సత్కరిస్తారు

1. జయప్రదాసోమిరెడ్డి పెళ్లకూరు, ఫోన్: 9440279594.

**చిత్తూరు:**

1. డా. జె. భాగ్య లక్ష్మి,08571223833; 91 9818191192
2. లక్ష్మీ రాఘవ, ఫోన్: 9440124700

**కడప:**

1. భాగీరథి

**కర్నూలు:** జోత్స్నా దేవిగారు సన్మానం చేస్తారు.

1. బల్లూరి ఉమాదేవి, ఫోన్: 9493846984

**ఇతర రాష్ట్రాల వారు**

1. తురగా జయశ్యామల
2. తుర్లపాటి రాజేశ్వరి
3. జ్యోస్యుల ప్రభాశాస్త్రి

ఈ మాతృ మూర్తులకు, అక్షరయాన్ అభినందనలు తెలుపుతోంది..

అక్షరయాన్, Twwf

# AKSHARAYAN

Aksharayan is a forum for Telugu Women Writers, founded in the year 2019, by Smt. Inampudi Shreelakshmi, a renowned Telugu poet and writer.

The Forum is first of its kind to be established by the women writers in the history of literary circles.

Within no time it reached more than 500 memberships and now the Forum consists of more than 1500 members in and across the globe.

The main objective of Aksharayan is to provide a facilitative atmosphere for women writers with creative, intellectual and constructive inputs to bring about a progressional growth in the society.

The Forum helps to enrich knowledge and experience of members, inviting renowned writers and reformers in Forum's meetings.

It also guides and promotes members for getting their literary work printed in standard literary magazines and newspapers.

Aksharayan also encourages the Forum's genuine writers to get their work completed and published in the form of books and arrange for their launching ceremonies.

The Forum is functional to create awareness in women about their rights, their expression and other important issues.

**The incredible journey of Aksharayan:**

Established in the year 2019, Aksharayan Telugu Women Writers' Forum has organised its first convention with 40 members in Moinabad Resorts, in which the guests attended were renowned Telugu Poet Sri Naaleshwaram Shankaram, AIR Programme Officer Sri C.S. Rambabu.

Within no time Aksharayan organised a 'Kavisammelanam' with 20 renowned poets on the topic, "Tender Buds" which was a live telecast by AIR. Smt. Shailaja Suman, Smt. Mamatha Raghuveer, Sri Kotla Venkateshwar Reddy, Ms Deepthi were present.

Soon after, Aksharayan took part in the programme 'Face to Face with Selfie of Success' , an open discussion on the famous book

‘Selfie Of Success’ written by the IAS officer, Sri Burra Venkatesham. The guests attended in the programme were, Sri Badmi Shiva Kumar, Chairman, Sangeeta Nataka Academy, Sri Mamidi Harikrishna, Chairman, Culture Department, Sri Udaya Shankar, Director, AIR.

On the same day, as Aksharayaan felt responsible to pay tributes to the renowned writer Smt. K.B. Lakshmi, on her sudden demise, arranged a condolence meeting and paid tributes.

On 17-10-2019 Aksharayaan convened a meeting in Telangana State Police Women Wing. Bharosa, a safety wing for women and girls organized the awareness programme under the supervision of Smt. Mamatha Raghuveer. She presented a PPT about the services rendered by Bharosa, was quite informative.

In the post lunch session Addl. CP Smt. Swathi Lakra explained the work done by SHETEAMS and motivated the women writers to expose the atrocities of women and educate them with their writings as Pen is Powerful than Gun.

ACP Smt. Dara Kavitha, DGP Sri Ramana, Advocate Smt. Spandana Ramana and the PP Sri Prathapa Reddy took part in the programme.

In this meeting, Aksharayan writers collected Rs. 36,000 then and there only and contributed Sewing machines to the needy. It reflects the kind and supporting nature of Aksharayaan writers.

Thanks to the Women Safety Wing of Telangana, the Aksharayan writers have produced some good and thoughtful poems and stories based upon this workshop.

Smt. Inampudi Srilakshmi has bagged a first prize for her poem on SHETEAMS.

On 30-10-2019, Aksharayaan arranged a grand gala of Bathukamma, on the occasion of Bathukamma festival. It also organised a ‘ Kavi Sammelanam’ with 316 poets, a largest number of women poets, first time in the history of literature. The poetic volume , titled’ Poola Singidi’ was published by Jaagruthi, compiling these poems, thanks to the initiative of Smt. Kalvakuntla Kavitha. The book was launched by the chief guest Smt. Shailaja Suman.

On the same day, in the evening there was another milestone registered in the annals of literature in general, Aksharayan in

specific. 100 members of Aksharayan took part in the Bathukamma event organised in Raj Bhavan. The writers played ' Book Bathukamma' arranged with ' Flower Bathukamma' with ' Aaata Paata' along with the honourable Governor Smt. Tamilisai. The writers donated their books to the library of Raj Bhavan. This ' Pusthaka Bathukamma' was not only creative move by the Aksharayan but also first of its kind. Honourable Governor praised the innovative move of Aksharayan. She enjoyed playing Bathukamma, with the different styles of ' Kolaatam' with the Aksharayan writers. It was a great experience to the writers.

Earlier to this, the formal programme was conducted by the Culture Department. Dr. Vani Devulapalli, a renowned poet and writer, Vice President of Aksharayan, compered the formal programme on behalf of Aksharayan. Dr. Vani recited a poem on ' Bathukamma' in English, written by her only, in which she sang the culture and glory of Bathukamma, which stole the show.

Aksharayan writers participated in week long TV programs in Vanitha TV on Bathukamma .

Aksharayan arranged a book launch ceremony of book titled, ' Hitaishi' under the aegis of DCP Smt. Sumathi. When senior writer Smt. Sheela Subhadra Devi launched the book, Aksharayan writer Smt. Srivalli launched the CD of a song on the ' Protection of Girl Child & the Responsibility of SheTeams'.

**Seed Symposium:**

On 21-12-19, Aksharayan conducted a symposium on the significance of seed in the field of agriculture in collaboration with the Telangana Government's Seed Development Department. 300 women writers attended the symposium. Minister for Agriculture, Sri Niranjan Reddy was the chief guest. Sri Parthasaradhi, Principal Secretary, Agriculture Department; Sri Mamidi Harikrishna, Chairman, Culture Department; Sri Keshavulu, MD, Department of Seed Development and Production, and Dr. Shiva Prasad, the motivator participated in the programme.

The Aksharayan women writers utilised this symposium and produced thoughtful writings on the significance of 'seed'.

Aksharayan opened a Stall for their writings at NTR stadium and preserved their books in the stall no. 204.

Aksharayan conducted a group discussion on 26-12-2019 on the

dais of Nomula Satyanarayana.

Aksharayan writers produced many poems and stories in the crucial times of Corona.

Another milestone in the history of ‘ Aksharayan’ was launching of its website. The website was launched by Smt. Kalvakuntla Kavitha. She also launched many new books of Aksharayan writers on the same day.

Aksharayaan conducted International Mother Language day on 21st February, in the presence of Former Governor Sri Ch. Vidyasagar Rao, Dr Ramanachary, Cultural Adviser, Telangana Government and the Eminent speaker Sri J.D.Lakshminarayana. Aksharayan made her signature in different manner making foreign persons to learn Telugu with AKSHARABHYASA and felicitated five persons who worked in developing Telugu language. In the same program 15 books were released written by Aksharayan writers.

Aksharayan conducted a two- day literary programme on the occasion of the birthday of Telangana eminent poet, Sri Dasharadhi.

Recently, Aksharayan has organised a week- long literary programme, ‘ Sahithee Sapthaham’ on the multi- faceted writer Late Sri C. Narayanreddy, on the occasion of his birthday, received a great applause in the literary circles.

One more piece of good news from Aksharayan is, keeping in view of the significance and the greatness of our Mother tongue’ Telugu’ , to improve the zeal and skills of Children ‘ Aksharayan Children’s Wing’ was launched.

This Wing was launched by Smt. Swathi Lakra, IG.

Under the able supervision of Smt. Ghali Lalitha, this wing has many feathers in its cap.

Children were motivated and trained to write’ Sarala Sathakaas’ a unique form of writing poems.

The wing also trained the children to write Ghazals.

On the Eve of the Celebrations of Birth Anniversary of Dasharadhi and Cinaare, Competitions in Poetry, Patriotic Songs and Oratory were conducted by this Wing.

This Wing arranged ‘ Motivational Programmes’ for children to improve their psychological and overall skills by inviting Mr.

Chokkapu Venkata Ramana and Ms. Lavanya through Zoom.

Aksharayan encouraged the Children to write a chain novel, named ‘ Mayalokam’. It’s on the way.

Aksharayaan took up a unique programme named ‘ Maathru Vandanam’ in which senior poets of not only Telangana but also Andhrapradesh have been selected and felicitated in a grand manner. It was never done before by any organisation and Aksharayan is proud to announce its first in its kind and a great honour to the poets of two states.

Aksharayan is going to launch a book on ‘ Bathukamma’ soon. It’s going to be historical not only, as it’s first in its kind, but also informative as the articles are to be written with research oriented.

A volume of Poetry is to be released with 101 poems to be written by child poets on Bathukamma. It’s going to be launched soon.

Aksharayan has planned to furnish with the awards like ‘ Kuppambika Award’ for poetry, ‘ Bandaru Achamamba Award’ for short story with a citation and cash prize of Rs. 5000/- every year.

Aksharayan is to gift up to record the recitation of Patriotic Poetry of 75 poets in the form of videos uploaded in view of the completion of 75 years of Independence of our country.

- **Dr. Vani Devulapalli,**

Vice- President, Aksharayan

email: vanidev2002@gmail.com

mobile: 9866962414

AKSHARAYAN

TELUGU WOMEN WRITERS FOUNDATION (TWWF) Reg. 402/22

Flat No: 1002, 'A' Block Royal Pavilion, Beside of RBI Quarters Ameerpet,
Hyderabad-500016, Telangana. | Mobile: 9989928562 |
E-mail: aksharayantwwf@gmail.com | Website: https://aksharayan.org